VELTHURU TELUGU DAILY

19 . 04. 2026

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి : 07 సంచిక : 306 , పేజీలు : 12 వెల : రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## హర్మూజ్‌లో ఉద్రిక్తతలు

- భారత నౌకలపై కాల్పులు
- ఇరాన్‌కు భారత్ సమన్లు



2లో



## డీలిమిటేషన్‌పై ప్రత్యామ్నాయ సూచనలు భేష్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ అభినందనలు
- ప్రతిపక్ష ఐక్యతకు మద్దతుగా నిలిచినందుకు ప్రియాంక గాంధీకి సీఎం కృతజ్ఞతలు

**ఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 18 :** నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సంబంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముందుంచడంతో పాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షిణాది రాష్ట్రాల ఐక్యతకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందించారు. ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

- ప్రతిపక్షాలు ఓడించింది బీజేపీ దురుద్దేశాలనే...
- మహిళా రిజర్వేషన్ల బిల్లు రేపే తెచ్చినా మద్దతు ఇస్తాం...
- పొరేటా పద్ధతి డీలిమిటేషన్‌తో రాష్ట్రాల మధ్య అంతరం..
- బిల్లుల విషయంలో బీజేపీ, మోదీకి నిజాయితీ లేదు...
- నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశాలు, చర్చలు జరపాలి
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



## రాజ్యాంగం మార్పు రిజర్వేషన్ల రద్దుకు

# బీజేపీ కుట్ర..

**ఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 18 :** మూడొంతుల మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చివేయాలని... అన్ని వర్గాల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోంది. అందుకే చార్ సౌ పార్ (400 సీట్లకు మించి) నినాదంతో 2024 ఎన్నికలకు వెళ్లారు.. ఆ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగ మార్పుతో పాటు, రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ భావించింది. ప్రజలు జాగృతమై 240 సీట్లకే బీజేపీని పరిమితం చేశారు. రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయాలంటే బీజేపీకి 2/3 వంతుల మెజారిటీ కావాలి. ఇప్పుడు మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన, నియోజకవర్గాల పెంపు బిల్లుల ముసుగులో రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ మరోసారి చేసిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇతర విపక్షాలు కలిసి ఓడించాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లులు వీగిపోవడం కేవలం కేంద్రంలోని అధికార పార్టీ ఓటమే కాదు బీజేపీ చిత్తశుద్ధి కూడా అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చిత్తశుద్ధి సరిగా లేనందునే రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిందన్నారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది బీజేపీ ప్రభుత్వ దురుద్దేశమేనన్నారు. ఈ బిల్లులు వీగిపోవడానికి కారణమైన నేతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడారు.

ప్రస్తుతం లోక్ సభలో ఉన్న 543 సీట్లలో 1/3 వంతు సీట్లు, రాష్ట్రాల శాసనసభల్లో 1/3 వంతు సీట్లు మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మహిళా రిజర్వేషన్లపై సోమవారం వరకు కొత్త చట్టాలను రూపొందించి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలా బిల్లు తెస్తే ఇండియా కూటమితో కలిపి 2023 మాదిరిగా ఆ బిల్లుకు తాము మద్దతు ఇస్తామని, సోమవారం బిల్ పాస్ చేసుకొని... మంగళవారం నుంచే ఈ చట్టాన్ని అమలు చేయవచ్చని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, నిపుణులతో చర్చించాలని, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకోవాలని, ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి జాతీయ ఏకాభిప్రాయ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయా రాష్ట్రాలతో సంప్రదించి శాసనసభల్లో స్థానాల సంఖ్య పెంచవచ్చని సీఎం అన్నారు.

మిగతా 2లో



2లో

## 'మహిళా రిజర్వేషన్'పై డీఎంకే, కాంగ్రెస్ విద్వేష రాజకీయాలు: ప్రధాని మోదీ

- విద్వేషంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లును విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ధ్వజం ఆ సందర్భంలో ఆవేదనకు గురయ్యానని వ్యాఖ్య
- కోయంబత్తూరు ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగం
- భారత నారీశక్తి ఎదగకుండా అడ్డుకున్నారు: జాతినుద్దేశించి ప్రధాని మోదీ
- బిల్లును అడ్డుకోవటమంటే భ్రూణహత్య చేసినట్లే సంస్కరణలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకంగానే వ్యవహరిస్తుంది
- ప్రతిపక్షాలపై ధ్వజమెత్తిన ప్రధాని మోదీ

## మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ బిల్లు తెచ్చారు



### పిసిసి చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18 :** మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ బిల్లు తెచ్చారని పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.బీజేపీ అక్రమంగా , అశాస్త్రీయంగ బిల్లు పాస్ చేసుకోవాలని చూసింది. బిల్లు వీగిపోవడం మోడీకి చెంపపెట్టు వంటిది. మోడీ ప్రజాస్వామ్యాన్ని ఒంటెద్దో పోకడతో పోయారు. అందుకే ప్రజాస్వామ్యం విజయం సాధించింది. ఉత్తర భారత

మిగతా 2లో

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి..



### ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి వినతి

**ఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 18:** బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి

మిగతా 2లో

## తెలంగాణలో ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

### ఎయిర్‌పోర్ట్ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

2లో





3లో

## రీజినల్ రింగ్ రోడ్ (RRR),రేడియల్ రోడ్లు, ఎక్స్‌ప్రెస్ కారిడార్లతో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ ఊపు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ ముందు చూపుతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి సరికొత్త శోభ
- మౌలిక సదుపాయాల కోసం రూ. 40,000 కోట్లు, ఆర్ అండ్ బి పరిధి ప్రాజెక్టుల కోసం రూ. 70,000 కోట్లు కేటాయింపు
- దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్, భారత్ ఫ్యూచర్ సిటీ.
- టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రాపర్టీ ఎక్స్‌పో లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

## పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతన క్యాంటీన్ ప్రారంభించిన డిజిపి బి.శివధర్ రెడ్డి



2లో

## మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించడం, రాజకీయంగా సామాజికంగా అణచివేసే కుట్రే..



3లో



3లో

## ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- చట్టం అమల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి
- రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సిద్ధమయ్యే వరకు వీ.బీ. జీ రాంజీ వాయిదా వేయాలి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వీడియో కాన్ఫరెన్స్ లో స్పష్టం చేసిన మంత్రి సీతక్క
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
- త్వరలో పెండింగ్ బకాయిలు విడుదల చేస్తామని హామీ

- స్టెప్ వెల్ సర్క్యూట్ టూరిజం అభివృద్ధికి కృషి
- మెట్ల బావుల సంరక్షణ కోసం రూ. 10 కోట్ల నిధుల మంజూరుకు కృషి చేస్తామని వెల్లడి
- పునరుద్ధరించిన అడిక్‌మెట్ మెట్లబావిని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## చారిత్రక కట్టడాల సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం



3లో

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది: కేటీఆర్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18 :** సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని

మిగతా 2లో

# రాజ్యాంగం మార్పు రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర...



రాజ్యాంగాన్ని మార్చుతానంటే దేశ ప్రజలు ఒప్పుకోరని, దీంతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని మేం యోచిస్తే...దానిని కాంగ్రెస్ అడ్డుకుందని తమను బద్నాం చేసే పనిలో మోదీ, బీజేపీ పడ్డాయని సీఎం విమర్శించారు. అందులో భాగంగానే ఆందోళనలు చేపట్టారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధి చాటుకోవాలని, సరైన పద్ధతిలో బిల్లులు తయారు చేయాలని సీఎం సూచించారు. పార్లమెంట్‌లో ఓడిపోయింది మోదీ అహంకారం తప్ప మరొకటి కాదన్నారు.

కాంగ్రెస్ పార్టీకి దేశం మొదటి ప్రాధాన్యత అని, ఆ తర్వాత ప్రజలు, చివరగా పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రం తొలుత పార్టీ, తర్వాత సొంత విషయాలు, ఆ తర్వాతే దేశమని సీఎం విమర్శించారు. ఉత్తర, దక్షిణాల మధ్య అంతరాలు సృష్టించి అడ్డుగోడలు పెట్టొదని మోదీ, బీజేపీకి సీఎం హితవు పలికారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు భాగమేనని... దేశంలోనే దక్షిణాది ప్రజలు బతుకుతున్నారని, దేశ సేవలో తాము ఎవరికన్నా తక్కువ కాదని, దేశాన్ని కాపాడుకోవడం తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2011 జనాభా లెక్కలు, ఇతర డేటా ఎన్నికల కమిషన్ దగ్గర ఉన్నాయన్నారు. 2009 లో డీలిమిటేషన్ జరిగిందని, ఆ లెక్కలతో ఆగష్టు 15, 2026 లోపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చని సీఎం అన్నారు. ఆ రిజర్వేషన్లతో ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉత్తరప్రదేశ్‌లో 2027లో జరిగే ఎన్నికల్లో అమలు చేయవచ్చన్నారు. ఆ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తే... తెలంగాణ సీఎంగా తాను బాధ్యత తీసుకొని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, పినరయి విజయన్, సిద్ధరామయ్య, చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం రంగసామిలతో చర్చలు జరుపుతానని సీఎం తెలిపారు. ఇండియా కూటమి నేతల మద్దతు కూడగతానని చెప్పారు. 2023 లో పాస్ అయిన బిల్లులో సవరణలు చేయాలనుకుంటే ఒక చిన్న మార్పుతో రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ బీజేపీ ఉద్దేశం రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల ఎత్తివేయడమేనని, పార్లమెంట్ వేదికగా జరిగిన ఈ తీరును 140 కోట్ల మంది దేశ ప్రజలు చూశారన్నారు.

దేశ భవిష్యత్‌ను, సమగ్రతను బలహీనపర్చేలా దేశ రాజకీయ చిత్రపటాన్నే మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తీసుకువచ్చిందని... దానిని ప్రతిపక్ష పార్టీలు ఓడించాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు అడ్డుకున్నది ప్రమాదకరమైన నియోజకవర్గాల పునర్విభజననే తప్ప మరేం కాదన్నారు. ప్రతిపక్షాలు నిలువరించింది.. ఓడించింది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాన్నేనని సీఎం స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నిజాయితీ లేదని సీఎం విమర్శించారు. మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు. తమకు గంట సమయం ఇస్తే బిల్లును మార్చివేస్తామని అమిత్ షా అన్నారని... సోమవారం వరకు సమయం ఉందని, ప్రస్తుతం ఉన్న 543 సీట్లతోనే బీజేపీ మహిళా బిల్లు తీసుకువస్తే మంగళవారమే పాస్ చేస్తామని తెలిపారు. బీజేపీ తెచ్చిన డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను రాజకీయంగా దెబ్బతీసే డీలిమిటేషన్ అని, దేశాన్ని... ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే డీలిమిటేషన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విధానాల ఆధారంగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందన్నారు. దేశానికి విధేయంగా వ్యవహరించిన దక్షిణాది రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి జరిమానా విధిస్తామనడం ఏవిధంగా సరైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

తల్లిని చంపి... బిడ్డను రక్షించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర విభజనపై పలుమార్లు ద్వేషం చూపారని.. ఇప్పుడు ఆయన బాటలోనే ఎంపీ తేజస్వీ సూర్య పయనిస్తున్నారని సీఎం మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ మోదీ దృష్టిని ఆకర్షించి ప్రమోషన్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారనే తప్ప ప్రజల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని సీఎం విమర్శించారు. తాను సూచించిన విధానం కిషన్ రెడ్డికి నచ్చకపోతే ప్రత్యామ్నాయం ఏమిటో చెప్పాలే తప్ప ఎదురుదాడి చేయడమేమిటని సీఎం ప్రశ్నించారు.

**కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారిత...**

మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ఏ ఒక్కరూ ప్రశ్నించలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అగ్రరాజ్యం అమెరికాలో ఓటు హక్కు కోసం మహిళలు 150 సంవత్సరాలు పోరాడారని, కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దేశానికి మహిళా రాష్ట్రపతి, ప్రధానమంత్రిలను కాంగ్రెస్ అందించిందని, లోక్‌సభ స్పీకర్‌గా, అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రులుగా మహిళలను కాంగ్రెస్ పార్టీ చేసిందని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారని... స్వాతంత్ర్యన ంతరం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ అధ్యక్షులుగా సేవలందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోనియా గాంధీ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారని సీఎం తెలిపారు.

రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారని... ఫలితమే ఇప్పుడు దేశంలో పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందన్నారు. 1980లో ఏర్పడిన బీజేపీకి ఇప్పటి వరకు 15 మంది అధ్యక్షులైతే అందులో ఒక్కరూ కూడా మహిళ లేరని సీఎం తెలిపారు.

అద్వాణీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లు రెండు మూడు సార్లు అధ్యక్షులయ్యారని, కానీ ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదన్నారు. అలాంటి బీజేపీ మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీనిఎలా విమర్శిస్తుందని సీఎం ప్రశ్నించారు.

సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్, విప్‌లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి, తూడి మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హర్మూజ్‌లో ఉద్రిక్తతలు

చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో రెండు భారతీయ వాణిజ్య నౌకలపై ఇరాన్‌కు చెందిన గన్‌బోట్లు హెచ్చరిక కాల్పులు జరిపిన ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆ ఘటనపై వివరణ కోరుతూ దిల్లీలోని ఇరాన్ రాయబారికి సమన్లు జారీ చేయాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ చమురు రవాణాకు కీలకమైన మార్గంలో జరిగినఆ పరిణామంప్రపంచవ్యాప్తంగాఆందోళన కలిగిస్తోంది.

**ఒమన్‌కు ఈశాన్య దిశగా వెనక్కి!**

ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాల ప్రకారం, ఇరాన్‌కు చెందిన గన్ బోట్లు హెచ్చరిక కాల్పుల్లో సిబ్బందికి ఎలాంటి గాయాలు జరగలేదు. నౌకలకు కూడా పెద్దగా నష్టం వాటిల్లలేదని తెలుస్తోంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఆ రెండు నౌకలు తమ ప్రయాణాన్ని మధ్యలోనే నిలిపివేసి, ఒమన్‌కు ఈశాన్య దిశగా వెనక్కి మళ్లినట్లు సమాచారం. దాడికి గురైన నౌకల్లో ఒకటి వెరీ లార్జ్ క్రూడ్ క్యారియర్ (VLCC)గా గుర్తించారు.

**ఒక్క రోజులోనే మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటన**

భారీ పరిమాణంలో ఉండే ఆ ట్యాంకర్లు ముడి చమురును సుదూర ప్రాంతాలకు తరలించేందుకు ఉపయోగిస్తారు. ఇలాంటి నౌకపై కాల్పులు జరగడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల హర్మూజ్ జలసంధిని తెరిచిన ఇరాన్, ఒక్క రోజులోనే మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. తమపై అమెరికా విధించిన దిగ్బంధనం కొనసాగుతున్నంతకాలం, హర్మూజ్ గుండా నౌకల రాకపోకలను అడ్డుకుంటామని ఇరాన్ పేర్కొంది.

**హెచ్చరిక కాల్పులు..** ఆ ప్రకటన తర్వాత కొద్దిసేపటికే భారత నౌకలపై కాల్పులు జరగడం గమనార్హం. ఈ ఘటనను బ్రిటన్ సైన్యం కూడా ధ్రువీకరించినట్లు సమాచారం. ఇక ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య కాల్పుల విరమణ నేపథ్యంలో జలసంధిలో రవాణాకు ఎలాంటి ఆటంకం ఉండదని ఇరాన్ విదేశాంగ మంత్రి పేర్కొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. సముద్ర కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (IRGC) ముందస్తు అనుమతి లేకుండా వస్తున్న నౌకలను అడ్డుకుంటూ హెచ్చరిక కాల్పులకు దిగుతున్నట్లు సమాచారం. ఒమన్ తీరానికి సుమారు 20 నాటికల్ మైళ్ల దూరంలో ఘటన చోటుచేసుకున్నట్లు నౌక సిబ్బంది తెలిపారు. ఇరాన్‌కు చెందినవిగా భావిస్తున్న రెండు గన్‌బోట్లు తమ నౌకను సమీపించి కాల్పులు జరిపినట్లు ఒక ట్యాంకర్ కెప్టెన్ వెల్లడించారు. ఇదే ప్రాంతంలో మరో కంటైనర్ నౌకపై కూడా కాల్పులు జరిగినట్లు సమాచారం అందుతోంది.

## 'మహిళా రిజర్వేషన్'పై డీఎంకే, కాంగ్రెస్ విద్వేష రాజకీయాలు: ప్రధాని మోదీ

**ఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 18 :** మహిళా రిజర్వేషన్ బిల్లుపై విపక్షాలు అనవసర రాజకీయాలు చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ గొప్ప ప్రయత్నాన్ని డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకున్నాయని విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్లపై డీఎంకే, కాంగ్రెస్ విద్వేషపూరిత రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. విద్వేషపూరిత రాజకీయాల కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు బిల్లును ఏప్రిల్ 16న పార్లమెంటులో డీఎంకే, కాంగ్రెస్ అడ్డుకున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**ఆ ఘనతను తీసుకున్నా అభ్యంతరం లేదన్నాను!**

తమిళనాడుకు పెద్దసంఖ్యలో అదనపు సీట్లను, అన్ని రాష్ట్రాల మహిళలకు రిజర్వేషన్లను అందించే బిల్లుల ఆమోదానికి సహకరించాలని తాను వ్యక్తిగతంగా కోరినా విపక్షాలు పట్టించుకోలేదని ప్రధాని తెలిపారు. ఆ బిల్లులను ఆమోదించిన ఘనతను విపక్షమే తీసుకున్నా అభ్యంతరమేం లేదని తాను ప్రతిపక్ష పార్టీలతో చెప్పానని మోదీ పేర్కొన్నారు. సామాన్య కుటుంబాలకు చెందిన మహిళలు మరింత పెద్దసంఖ్యలో లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రాతినిధ్యాన్ని పొందాలని మాత్రమే తాను కోరుకున్నానని ఆయన చెప్పారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం చట్టాన్ని 2023లోనే తమ ప్రభుత్వం ఆమోదించిందని, దాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చే చారిత్రక ప్రయత్నాన్ని తాజా పార్లమెంటు సెషన్‌లో చేశామన్నారు. ఈ కుటుంబ రాజకీయ పార్టీలన్నీ అధికారం తమ కుటుంబాల పరిధిలోనే ఉండాలని కోరుకుంటున్నాయని మోదీ ఆరోపించారు. పార్లమెంటులో మహిళా కోటా బిల్లును ఎందుకు వ్యతిరేకించారో చెప్పమని డీఎంకేను నిలదీయాలని తమిళనాడు మహిళలకు ఆయన పిలుపునిచ్చారు.

**తమిళనాడుకు చాలా ఎక్కువ సీట్లు వచ్చి ఉండేవి!**

2011 జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగి ఉంటే తమిళనాడుకు చాలా ఎక్కువ సీట్లు వచ్చి ఉండేవని ప్రధాని తెలిపారు. అయితే అలా జరగాలని డీఎంకే కోరుకోవడం లేదనే విషయం స్పష్టంగా తెలిసిపోతోందని ఆయన విమర్శించారు. డీఎంకే చర్యలన్నీ ఇప్పుడు అందరి ఎదుట బట్టబయలు అయ్యాయని మండిపడ్డారు. డీఎంకే పార్టీకి మహిళా సంక్షేమం కంటే రాజకీయాలే ఎక్కువై పోయాయన్నారు. 2023లో మహిళా కోటా బిల్లు ఆమోదానికి డీఎంకే మద్దతు తెలిపిందని, కానీ ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో ఆ పార్టీ యూటర్న్ తీసుకుందని పేర్కొన్నారు. నల్ల దుస్తులు ధరించడం ద్వారా తప్పుడు ఉద్దేశాలను డీఎంకే ఎంపీలు కప్పిపుచ్చలేరని మోదీ విమర్శించారు. డీఎంకే దుశ్చర్యలన్నీ తమిళనాడు ప్రజలకు తెలుసని, ఇక వారి నుంచి ఆ పార్టీ తప్పించుకోలేదన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలుకాబోతోందని ప్రధాని తెలిపారు. ఎన్‌డీఏ ఇన్, డీఎంకే ఔట్ అనే స్పష్టమైన సందేశాన్ని తమిళ ప్రజలు ఇస్తున్నారని చెప్పారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లతో ముడిపడిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఏప్రిల్ 17న లోక్‌సభలో ఓటింగ్ జరిగింది. దీని ఆమోదం కోసం మూడింట రెండోవంతు సభ్యుల (352 మంది) మద్దతు అవసరం. ఈ బిల్లుకు అనుకూలంగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఓట్లు వేశారు. దీంతో ఆ కీలకమైన బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. భారత నారీశక్తి ఎదగకుండా అడ్డుకున్నారని ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. తాము దేశ, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న మోదీ, స్వార్థ రాజకీయాల కోసం విపక్షాలు నారీశక్తిని అడ్డుకున్నాయని అన్నారు.

**బిల్లును అడ్డుకోవటమంటే భ్రూణహత్య చేసినట్లే! :** మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, ఆ కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవని మోదీ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఓడించింది బిల్లును కాదని మహిళా శక్తిని అని ప్రధాని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్న మోదీ దేశ మహిళలు అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. తమ హక్కుల కోసం మహిళలు 40 ఏళ్లుగా పోరాడుతున్నారని, ఈ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవటమంటే భ్రూణహత్య చేసినట్లే అని ధ్వజమెత్తారు. భారత అభివృద్ధిలో నారీశక్తి వాటా తక్కువేమీ కాదని, ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ, డీఎంకే, పార్టీలదే అని ఆరోపణలు చేశారు.

**ప్రతిపక్షాల అసత్య ప్రచారం**

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయని మోదీ అన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికి నష్టం జరగదని తాను స్పష్టంగా చెప్పానని, అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవని అన్న ప్రధాని సీట్లు పెరిగితే కాంగ్రెస్ టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనంగానే ఉండేదని తెలిపారు.

## మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ బిల్లు తెచ్చారు

దేశానికి ఎక్కువ దక్షిణానికి తక్కువ సీట్లు వచ్చే బిల్లును అడ్డుకోవడంలో ఖర్గే, రాహుల్, సోనియా , ప్రియాంక గాంధీ లు సక్సెస్ అయ్యారు. బిల్లు వీగిపోవడం చూస్తే బీజేపీ కి , అఖు కు మహిళల పట్ల ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుంది. బిల్లు వీగిపోవాలనే డి లిమిటేషన్ తో లింక్ పెట్టారు తొలి మహిళ ప్రధాని, స్పీకర్, రాష్ట్రపతిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది స్వాతంత్ర్య ఉద్యమంలో పార్టిసిపేట్ లేని బీజేపీ ఒక్కసారైనా మహిళను జాతీయ అధ్యక్షురాలిని చేయలేదు ఇలాంటి వారు మహిళల గురించి మాట్లాడుతున్నారు. Rss, vhp, భజరంగ్ దళ్, బీజేపీలు మహిళలకు ఎప్పుడూ అవకాశాలు ఇవ్వలేదు . ప్రధాని పచ్చి మోసగాడు అబద్ధాలతో ప్రజలను మోసం.చేసి.. నిందను వేరే వాళ్ళ మీద వేయాలని చూస్తున్నారు. కుల, మతాల పేరుతో ఎంపీ లు అయ్యి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. కర్ణాటక ఎంపీ మాట్లాడితే ...తెలంగాణ బీజేపీ ఎంపీ లు అడ్డుకునే సోయి లేదా? ఎంతో మంది బలిదానలతో తెలంగాణ వస్తె ... పాకిస్తాన్ తో తెలంగాణ ను బుద్ధి లేని ఎంపీ పోల్చితే ..బుద్ధి ఉన్న తెలంగాణ ఎంపీ లు ఎందుకు నోరు మెదపలేదు? 40 ఏళ్ల కిషన్ రెడ్డి రాజకీయంలో ఒక్క బిసి లీడర్ ను అయిన చేశారా? బీజేపీ మోసం పార్టీ అని మహిళలే కాదు, యావత్తు బిసి లు గ్రహిస్తున్నారు. తెలంగాణలో బీసీ ల నోటికాడి ముద్దను బీజేపీ లాగేసింది. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో వైట్ పేపర్ విడుదల చేయాలి. దక్షిణాదికి రాష్ట్రాలకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతుంది భవిష్యత్తులో ఇది ప్రమాదానికి దారి తీస్తాది ట్యాక్స్ లు కట్టడంలో దక్షిణాది ముందుంటే నిధులు, సీట్ల విషయంలో కోత పెట్టడం సరికాదు దీనిపై బీజేపీ సమీక్షించుకోవాలి. ముఖ్యమంత్రితో కలిసి డెఫినెట్‌గా దీనిపై ప్రతిఘటిస్తాం దేశ స్వాతంత్ర్యం, నిర్మాణంలో దక్షిణాది పాత్ర చాలా ఉంది. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రియాంక గాంధీ అడిగినట్టు సోమవారం ప్రత్యేకంగా మహిళా బిల్లు పెట్టండి. మేము దానికి సంపూర్ణ ఇస్తాం. కానీ తిరకాసు పెట్టి మహిళలను మోసం చేయాలని చూడొద్దు. మీరు పెట్టకపోతే 2029 లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెడతాం. 2023లో పెట్టిన మహిళా బిల్లు ను అమలు చేసి ఉంటే 2024 లోనే 1/3 మహిళలు సభలోకి వచ్చేవారు కదా..అప్పుడెప్పుడో సోనియా గాంధీ పై రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఇప్పుడు రాజకీయం తగదు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. ఆయన పీసీసీ నాయకత్వాన్ని ఒప్పుకొనే కదా...మాకు ప్రజలు ఓట్లేశారు. ఎటువంటి తిరకాసు తో బిల్లు పెట్టారో పక్క రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలీదు అనుకుంట ...తెలుసుకోవాలి బెంగాల్, తమిళనాడు మహిళలు చాలా తెలివైన వారు ....బీజేపీకు తగిన బుద్ధి చెప్తారు. ఒవైసీ జపం, శ్రీరాముడు పేరు చెప్పకుండా .. .అబివృద్ధి పేరు చెప్పి కిషన్ రెడ్డి వచ్చె ఎన్నికల్లో గెలుస్తాడా?ప్రజలు అబివృద్ధి గురించి ఆలోచిస్తున్నారు తప్ప దేవుడి పేరు చెబితే ఓట్లు వేసే పరిస్తితిలో లేరు మేము సెంట్రల్ లో అధికారంలోకి వచ్చాక హైబ్రిడ్ మోడల్ గురించి పరిస్తితులకు తగినట్టు ఆలోచిస్తాం హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ పులి కష్టం ఫారం హౌస్‌కి పరిమితమయ్యింది. అదే 20 తారీకు పులి తిన్న మేకలు ఎన్నో బయటపెట్టబోతున్నాం. ప్రాజెక్టులకు పులి ఎన్ని బొక్కలు పెట్టిందో బహిర్గతం చేస్తాంఆ పులిని చూసి పిల్లులు ఎగురుతున్నాయి. క్రాస్ బీడ్ వ్యవస్థ తెచ్చింది కేసీఆర్ కాదా? మంత్రి వర్గ విస్తరణపై సీఎం సరైన సమాధానం ఇస్తారు.

## తెలంగాణలో ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:–** తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అధారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్ , ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్ట్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు.

అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ) మరియు సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాయని ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.

## డీలిమిటేషన్‌పై ప్రత్యామ్నాయ సూచనలు భేష్

దక్షిణ భారత దేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య విరుద్ధ రాజ్యాంగ సవరణను అడ్డుకోవడం దేశ భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ ప్రజల తరఫున ప్రియాంక గాంధీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఏకగ్రీవంగా ఆమోదం పొందిన మహిళా బిల్లుతో సంబంధం లేకుండా, మహిళా సాధికారత పేరుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, అనవసరమైన డీలిమిటేషన్ అజెండాను ముందుకు తీసుకువచ్చారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సీఎంతో అన్నారు.

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి..

హెచ్.డి.కుమారస్వామి, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్––2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు. తెలంగాణలో పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను సీఎం కోరారు. అందుబాటులో ఉన్న సాంకేతికత, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక ఉత్పత్తికి ఉన్న అనుకూలతల వలన దేశ పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యాలకు హైదరాబద్ కేంద్రంగా నిలవగలదని కేంద్ర మంత్రులకు సీఎం వివరించారు. హైదరాబాద్‌లో హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్, ఆటో, రక్షణ రంగాలకు అవసరమైన ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే మెషిన్ టూల్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక పరికరాల తయారీకి ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను 2034 నాటికి కాలుష్యం లేని నగరంగా మార్చే లక్ష్యంతో వాహనాలను ఈవీలుగా మార్చేందుకు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పే జాతీయ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతన క్యాంటీన్ ప్రారంభించిన డిజిపి బి.శివధర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం లో సిబ్బంది సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన 'సురుచి' స్టాఫ్ క్యాంటీన్‌ను శనివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. పోలీసు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్‌ను అత్యాధునిక వసతులతో నిర్మించారు.కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిజిపి బి .శివధర్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి క్యాంటీన్‌ను ప్రారంభించారు.

అనంతరం అధికారులతో కలిసి క్యాంటీన్ ప్రాంగణాన్ని మరియు సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల విభాగం అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్, టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, వెల్ఫేర్ ఐజీపీ గజరావు భూపాల్, రైల్వే ఐజీపీ రమేష్ నాయుడు, టీజీ పిక్స్ చీఫ్ ఇంజనీర్ డి తులసీదర్ రెడ్డి , వెల్ఫేర్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు పోలీసు అధికారులు, డిజిపి కార్యాలయం సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది: కేటీఆర్

కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీలల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు.అలాగే జగిత్యాల వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తుకు రాలేదు కానీ, ఇప్పుడు కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్విస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల నుంచి ఎవరూ రాకుండా తవ్విస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో బహిరంగ సభలు జరిగాయని, ఇప్పుడు కూడా విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హైట్ మాత్రమే చిన్నది కాదని మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. కాగా, ఎల్లుండి జగిత్యాలలో జరగనున్న బహిరంగ సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

# ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ములుగు వెలుతురు ఏప్రిల్ 18:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, వీ.బీ. జీరాంజీ చట్టం అంశాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్రాల మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ దివ్యా దేవరాజన్ తదితరులు హాజరయ్యారు. ములుగు జిల్లా రాయిని గూడెం గ్రామ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క అక్కడ నుంచే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని కీలక అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం అమలవుతున్న ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ఆమె స్పష్టం చేశారు. వీ.బీ. జీరాంజీ చట్టంపై మరింత విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని, రాష్ట్రాల అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు ఆ ప్రక్రియను వాయిదా వేయాలని సూచించారు. గత రెండు నెలలుగా కేంద్రం నుండి ఉపాధీ హామీ నిధులు విడుదల కాకపోవడంతో కార్మికులకు వేతనాలు అందకపోవడం ఆందోళనకరమని మంత్రి పేర్కొన్నారు. వేసవి కాలంలో పనుల సీజన్ పీక్ స్టేజీలో ఉంటుందని..వేతనాల చెల్లింపు ఆలస్యం జరిగితే కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధీ హామీ చట్టానికి సంబంధించి రాష్ట్రానికి కేంద్రం నుండి రూ. 1110 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఇటీవల తరచూ కొత్త సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను ప్రవేశపెడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఒక వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకొని అమలు చేయకముందే మరో వ్యవస్థను ప్రవేశపెట్టడం క్షేత్రస్థాయిలో సమస్యలను కలిగిస్తోందని తెలిపారు. మార్పులను దశలవారీగా అమలు చేస్తే అవగాహన, అనుసరణకు తగిన సమయం లభిస్తుందని సూచించారు. మరీ ముఖ్యంగా మొబైల్ నెట్ వర్క్ అంతగా లేని మారు మూల ప్రాంతాల్లో కూలీల ఫేస్ క్యాప్చరింగ్ కు ఎదరవుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని..నిబంధనలను కాస్త సడలించాలని కోరారు. అలాగే తక్కువ సమయంలోనే వీ.బీ. జీరాంజీ చట్టం ద్వారా ఉపాధీ పనుల్లో 40 శాతం నిధులను రాష్ట్రాలు భరించాలనే నిబంధన రాష్ట్రాలకు భారంగా మారుతుందన్నారు. దీంతో పాటు నూతన చట్టంలో 60 రోజుల పాటు ఉపాధీ హాలీడేను ప్రకటించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఒక సారి కూలీలు పట్టణాలకు వలసలు పోతే తిరిగి గ్రామాలకు రావడం కష్టమని, ఇది ఉపాధీ హామీ చట్ట లక్ష్యానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ నేపథ్యంలో ఏడాదంతా ఉపాధి హామీ పనులు కొనసాగించాలని కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

మంత్రి సీతక్క ప్రస్తావించిన అంశాల పట్ల కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు . తెలంగాణ కు రావాల్సిన పెండింగ్ నిధులను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేస్తామన్నారు. వీ.బీ. జీరాంజీ చట్టం పట్ల రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..విస్తృత చర్చల అనంతరమే చట్టాన్ని అమలు చేస్తామన్నారు.

# చారిత్రక కట్టడాల సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 18:** ఒకప్పుడు చెత్తాచెదారంతో నిండి, తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని చారిత్రక 'అడిక్‌మెట్ మెట్లబావి' నేడు అద్భుతమైన పబ్లిక్ స్పేస్‌గా రూపుదిద్దుకుంది. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా పునరుద్ధరించిన అదిక్ మెట్ల భావిని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఘనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. మెట్లబావులు కేవలం నీటి వనరులు మాత్రమే కాదని, అవి మన పూర్వీకుల అద్భుత శిల్పకళా నైపుణ్యానికి, నాటి జీవనశైలికి సజీవ సాక్ష్యాలని కొనియాడారు. ఇలాంటి వారసత్వ సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ చారిత్రక బావికి పూర్వ వైభవం తీసుకురావడంలో దొడ్ల డైరీ సంస్థ ప్రశంసనీయమైన పాత్ర పోషించిందని మంత్రి పేర్కొన్నారు. తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కింద ఈ ప్రాజెక్టు కోసం రూ. 1 కోటి భారీ విరాళాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. గత మూడేళ్లుగా 'సాహె' (ౡూఎజు) సంస్థ ప్రతినిధులు పట్టువదలని శ్రమతో సుమారు 3 వేల టన్నుల చెత్తను తొలగించి, ఈ బావికి పునర్జీవం పోశారని వివరించారు. ఈ పునరుద్ధరణ పనుల్లో కీలక పాత్ర పోషించిన ఆర్కిటెక్ట్ కల్పన రమేష్, గ్యాలరిస్ట్ అన్నపూర్ణ మాడిపడిగ చేసిన కృషిని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 600 బావులలో ఇప్పటికే 30 బావులను పునరుద్ధరించామని, భవిష్యత్తులో ప్రత్యేకంగా 'స్టెప్ వెల్ సర్క్యూట్ టూరిజం'ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. వారసత్వ సంపద పరిరక్షణలో భాగంగా మెట్ల బావుల పునరుద్ధరణ కోసం పర్యాటక, సాంస్కృతిక శాఖల ద్వారా రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. చారిత్రక కట్టడాలను కేవలం ప్రదర్శన వస్తువులుగానే కాకుండా, వాటిని సాంస్కృతిక కేంద్రాలుగా (Cultural Centers) తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు. అక్కడ వివిధ కళా ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

ఈ ఏడాది డిసెంబరులో రాష్ట్రంలోని 13 చారిత్రక ప్రాంతాల్లో నెల రోజుల పాటు 'బావిలీ ఆర్ట్ సంగమం' పేరుతో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలుపుతూ, దానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఉస్మానియా వంటి విద్యా క్షేత్రంలో ఇటువంటి కట్టడాలను పునరుద్ధరించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి పట్ల అవగాహన పెరుగుతుందని, ఈ బావి నీటిని విశ్వవిద్యాలయ తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ ఎండీ అండ్ సీఈఓ సునీల్ రెడ్డి, సాహి ఫౌండేషన్ ఫౌండర్ , ఆర్కిటెక్ట్ కల్పన రమేష్, గ్యాలరిస్ట్ అన్నపూర్ణ, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ ఈమని శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించడం, రాజకీయంగా సామాజికంగా అణచివేసే కుట్రే..

- తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు ఎంపీలు, సీనియర్ నేతలు, కుల పెద్దలు
- రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్నూరు కాపు కుల గణన పూర్తి తప్పుల తడక అని ఆగ్రహం
- కుల జనాభాను తగ్గించిన కుట్రలపై మున్నూరు కాపులు పోరాడాలని పిలుపు..
- భవన నిర్మాణాన్ని వేగవంతం చేద్దాం..
- మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని నిర్ణయం

**న్యూఢిల్లీ, వెలుతురు ఏప్రిల్ 18 :** మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా అణిచివేసేందుకు పాలక ప్రభుత్వ వర్గాల స్థాయిలోనే కుట్రలు ప్రారంభమయ్యాయని, వీటిని తక్షణమే తిప్పి కొట్టకపోతే కుల సమాజ ఉనికికే ప్రమాదం అని అన్ని పార్టీల మున్నూరు కాపు నేతలు స్పష్టం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు, తమ మీద జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు పార్టీలకు, భావ జాలాలకు అతీతంగా, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకపులంతా ఐక్యం కావలసిన అత్యవసర పరిస్థితి తలెత్తిందిందని రాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి, ఆధిపత్య పాలక వర్గాలనుండి, మున్నూరు కాపు ల మీద జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులను, వివక్షపూరిత ధోరణులను తీవ్రంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కుల పెద్దలు స్పష్టం చేశారు.

ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డా. కే .లక్ష్మణ్ పటేల్,. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పటేల్ , బిఆర్ఎస్ పార్టీ ఎంపీ, రాజ్య సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పటేల్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ వి హనుమంత రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టీ పీ సి సి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ పటేల్, వంటి ప్రముఖులు, తదితర కుల పెద్దలతో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు సమావేశమయ్యారు.కాగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కోకాపేటలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్థలంలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కాగా ఆర్థికవనరులు తదితర సమన్వయలోపాల కారణంగా పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల ఢిల్లీ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు, కులం ఎదుర్కొంటున్న సమస్యల విస్తృతమైన చర్చలు జరిపారు. త్వరలోనే.. కుల పెద్దలు శ్రేయోభిలాషులు, దాతలు తదితరులతో సమావేశమయ్యి, భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకోసం అవసరమయ్యే, వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు ప్రకటించారు. అదే సందర్భంలో., రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన కుల జనాభాలో మున్నూరు కాపుల సంఖ్యను అత్యంత తక్కువ చేసి చూపించడం దారుణమని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపడం యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కడానికే కుట్ర పూరితంగా జరిగిన పరిణామమని.. చర్చ సందర్భంగా కుల పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస పరిజ్ఞానం, అవగాహన లేకుండా, వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి మూడు శాతంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇందుకు సంబంధించి తక్షణమే కార్యక్రమాలను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సమాజాన్ని ఐక్యం చేసి హక్కులను కాపాడుకునే దిశగా పోరాటాలకు పిలుపునివ్వాలని నిర్ణయించారు. కాగా హైదరాబాద్‌లో సమావేశమై ఎందుకు సంబంధించి కార్యాచరణను ప్రకటించనున్నట్లు మనూరు కాపు సంఘం మరియు ట్రస్ట్ ఫౌండేషన్ స్పష్టం చేసింది.

**రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో..**

మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రైతు కనకయ్య పటేల్, సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్,రమేష్ హజారి పటేల్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం పటేల్, రాష్ట్ర నాయకులు ఈసంపల్లి వెంకన్న పటేల్ కాశటి కుమార్ పటేల్ ఆవుల రామారావు పటేల్, ప్రముఖ మ్యూజిషియన్ సామల వేణు, వెంగళ రమేశ్, మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీ వాణి, తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్ (RRR),రేడియల్ రోడ్లు, ఎక్స్‌ప్రెస్ కారిడార్లతో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ ఊపు




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** హైదరాబాద్ హైటెక్స్ లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "టైమ్స్ ప్రాపర్టీ ఎక్స్ పో - 2026" 6వ ఎడిషన్ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభోత్సవం అనంతరం మంత్రి ఎక్స్‌పోలోని వివిధ స్టాళ్లను సందర్శించి, ప్రదర్శనలో ఉన్న ప్రాజెక్టుల గురించి బిల్డర్లు మరియు డెవలపర్లను అడిగి తెలుసుకున్నారు. గృహ కొనుగోలుదారులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖ డెవలపర్లు, పరిశ్రమ నిపుణులు, గృహ కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా హైదరాబాద్ నగరం దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి కేంద్రంగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి దిశగా స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతూ, మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ₹40,000 కోట్లకు పైగా కేటాయించామని, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ ద్వారా సుమారు ₹70,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు నగర అభివృద్ధిని మరింత వేగవంతం చేయడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగానికి కూడా బలమైన పునాది కల్పిస్తాయని చెప్పారు.

ప్రధానంగా రీజినల్ రింగ్ రోడ్ (RRR), గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, ఎక్స్‌ప్రెస్ కారిడార్లు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లైఓవర్లు వంటి ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల అమలు వల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, కొత్త అభివృద్ధి కేంద్రాలు ఏర్పడి, నగర విస్తరణకు దోహదం అవుతుందని అన్నారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన ధరలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం మరియు ప్రభుత్వ మద్దతుతో దేశంలోనే సమతుల్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటిగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రాపర్టీ షోకు విశేష స్పందన కనిపిస్తుందని..ఇలాంటి ప్రాపర్టీ షోలు విజయవంతం కావాలని కోరుకుంటూ...నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ధర్మ (డైరెక్టర్, టైమ్స్ ఆఫ్ ఇండియా), మనోజ్ యాదవ్ (టీఓఐ బ్రాంచ్ హెడ్), వెంకట్ రావు (అపర్ణ కన్స్ట్రక్షన్, మార్కెటింగ్ హెడ్), నవీన్ రెడ్డి (మై హోమ్, మార్కెటింగ్ హెడ్), అశోక్ కుమార్ (శ్రేయాస్ లైఫ్ సైన్సెస్), వరప్రసాద్ (ఫెయిర్‌మౌంట్ కన్స్ట్రక్షన్స్ హెడ్), మీరా రవీందర్ (బ్రిక్స్ ఇన్‌ఫ్రా, ఎమ్‌డీ) తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల బీజేపీది కపట ప్రేమ

- ఉమెన్ బిల్లుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం గర్హనీయం
- రిజర్వేషన్లలో సబ్ కోటా పెట్టకుండా ఓబీసీలకు తీరని అన్యాయం
- డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదిపై భారీ కుట్ర
- మోదీ సర్కార్‌కు ఇక నూకలు చెల్లినట్లే..
- ఇందిరాశోభన్, కాంగ్రెస్ సీనియర్ నేత



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** మహిళా సాధికారతపై మోదీ సర్కార్ చెబుతున్న మాటలన్నీ కట్టుకథలేనని మండిపడ్డారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. మహిళల పట్ల బీజేపీకి ఉన్నది కేవలం కపట ప్రేమ మాత్రమేనన్నారు. ఉమెన్ బిల్లుకు డీలిమిటేషన్, జనగణనతో ముడిపెట్టడం మహిళా లోకాన్ని వంచించడమే అవుతుందన్నారు. మహిళా బిల్లును తక్షణమే అమలు చేయడకుండా కాలయాపన చేసేందుకు ఇది మోదీ ప్రభుత్వం పన్నిన పెద్ద కుట్రగా ఇందిరాశోభన్ అభివర్ణించారు. అసలు పార్లమెంట్‌లో పెట్టిన అమెండ్మెంట్‌లో మహిళా బిల్లు ఊసే లేకపోవడం విడ్డూరమన్నారు.

మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకు సబ్ కోటా కేటాయించకపోవడం ఆ వర్గాల పట్ల బీజేపీకి ఎంత వివక్ష ఉందో అర్థమవుతందన్నారు. అట్టడుగు వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం లేకుండా చేయడం ద్వారా మోదీ సర్కార్ తన అసలు నైజాన్ని బయటపెట్టుకుందన్నారు. నిజంగా బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే, 2010లోనే రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లును ఎందుకు అమలు చేయడం లేదని ఇందిరాశోభన్ ప్రశ్నించారు. ఆనాడు అడ్డుపడి, ఈనాడు కొత్త మెలికలు పెట్టడం కేవలం బీజేపీ ఓట్ల రాజకీయమేనని ఆమె విమర్శించారు.

2023 సెప్టెంబర్ లో పార్లమెంట్ లో ఆమోదం పొంది రాష్ట్రపతి రాజా ముద్ర కూడా అయ్యాక పార్లమెంట్ ఎన్నికలల్లో బీజేపీ లబ్ధి పొంది మోసం చేసింది. 2011 లెక్కల ప్రకారం ఆరోజే 2023 సెప్టెంబర్ నుండే అమలు చేసి ఉంటే చాలా రాష్టాల్లో మహిళలు చట్ట సభల్లో ఉండేవాళ్ళు. మహిళా బిల్లు మీద తుపాకీ పెట్టి ఓబీసీ కోట గల్లంతు చేసారు. నారీ వందన బిల్లు కాదు నారీ వంచన బిల్లు. సంపినోడే సంతాపం తెలిపినట్లు బిల్లు వీగి పోయేలా పెట్టి నారీ వంచన చేసిన బీజేపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించడం సిగ్గుచేటు. మోదీ క్షుద్ర మాయ జాలంతో మహిళలను మోసం చేసినారు. డీలిమిటేషన్ పేరుతో జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేస్తున్న దక్షిణాది రాష్ట్రాల సీట్లను తగ్గించి, ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయ లబ్ధి చేకూర్చాలని చూడటం దుర్మార్గమన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని, కేవలం అధికారం కోసం దేశాన్ని విడగొట్టేలా బీజేపీ వ్యవహరిస్తోందని ఇందిరాశోభన్ ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం దక్కకూడదనే ఉద్దేశంతోనే బీజేపీ ఈ అడ్డంకులు సృష్టిస్తోందని, డీలిమిటేషన్ సాకుతో దక్షిణాది గొంతు నొక్కి, మళ్లీ అధికారంలోకి రావాలనుకోవడం పగటి కలగానే మిగిలిపోతుందని ఆమె జోస్యం చెప్పారు. మహిళా బిల్లును ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే అమలు చేయాలని, అలాగే ఓబీసీలకు సబ్ కోటా కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళాలోకం తరపున పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

## బీసీ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ అనంతుల రామ్మూర్తి గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, బీసీ జేఏసీ చైర్మన్, సతీష్ కుమార్ గౌడ్, మరియు బీసీ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ అనంతుల రామ్మూర్తి గౌడ్, ఎంబిసి సంఘం అధ్యక్షుడు బడేసబ్ బీసీ గారి ఆధ్వర్యంలో జరిగిన బీసీ మేధావుల సమావేశం దేశంలో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయి. బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నాయి అన్నారు.బీజేపీ తలపెట్టిన,జనాభా గణనలో అన్ని కులలకు ప్రాతినిధ్యం కల్పించి బీసీలకు కాలం ఏర్పాటు చేయకపోవడంలో అర్థం ఏమిటని
అలాగే మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోట కల్పించక పోవడం ఏమిటని



చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోవడం ఏమిటని బీజేపీ వైఖరిని అందరూ మేధావులు ప్రశ్నించారు
అలాగే ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ను తుంగలో తొక్కారు అని
42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలను మోసం చేసిందని
బీసీలను రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని చెప్పారు
బీసీలకు రాజ్యాధికారం రావాలంటే ప్రతి బీసీ పోరాటానికి సిద్ధంగా ఉండాలని బీసీ మేధావులు ,నారా గొని, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మేకపోతుల నరేందర్ గౌడ్, ఎంబీసీ సంఘం అధ్యక్షుడు బడే సాహెబ్, జాతీయ జేఏసీ చైర్మన్, ముద్దగొని సతీష్ గౌడ్, పొలిటికల్ జేఏసీ నేత, బైరూ,శేఖర్, ఉస్మానియా జేఏసీ చైర్మన్, సాంబశివ గౌడ్, చపర్తీ, కుమార్, డప్పుకల మండలి, కన్వీనర్ స్వామి, మదు,జీవన్, కిరణ్, రాకీ, రాజశేఖర్, రఘురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సంపాదకీయం..

# గడప దాటుతున్న గెలుపు గుర్రాలు

**ఒకప్పుడు విదేశీ యాత్ర అంటే అది కేవలం ఒక ప్రయాణం కాదు, అదొక అరుదైన భాగ్యం. అప్పట్లో ఒక ఇంట్లో పిల్లాడు అమెరికా వెళ్తున్నాడంటే, ఆ వీధి అంతా పండుగ వాతావరణం ఉండేది. అమ్మానాన్నల కళ్ళలో గర్వం, బంధువులలో ఒక రకమైన ఆశ్చర్యం అదీ అప్పటి సామాజిక వాతావరణం. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పట్టభద్రులు పట్టా చేతపట్టుకున్న క్షణమే యూనివర్సిటీ అడ్మిషన్ల కంటే ముందుగా వీసా దరఖాస్తు ఫారాలు నింపుతున్నారు. విచిత్రమేమిటంటే, పదో తరగతి పాసైన పిల్లలు కూడా తమ కెరీర్ కౌన్సెలింగ్‌లో అమ్మా, అక్కడికి వెళ్తే బాగుంటుందా? అని ఆరా తీస్తున్నారు. ఈ తరం కళ్ళల్లో విదేశం అంటే కేవలం డాలర్లు కురిపించే యంత్రం మాత్రమే కాదు అది ఒక కొత్త జీవన నమూనా, ఒక స్వప్నం, ఒక మెరుగైన జీవితం అనే గట్టి నమ్మకం.నేడు విదేశీ విద్య అనేది ఒక ట్రెండ్‌గా కాకుండా ఒక సామాజిక విధిగా మారిపోయింది. ఒకప్పుడు ధనిక వర్గాలకే పరిమితమైన ఈ కల, ఇప్పుడు మధ్యతరగతి మరియు దిగువ మధ్యతరగతి ఇళ్లకు కూడా పాకింది. పొలాలు అమ్మి, ఇళ్ళు తాకట్టు పెట్టి మరీ తల్లిదండ్రులు తమ పిల్లలను విదేశాలకు పంపుతున్నారు. అయితే ఈ ప్రవాహం వెనుక ఉన్న గణాంకాలు చూస్తే ఆశ్చర్యం కలగక మానదు.ప్రస్తుత సమాచారాన్ని విశ్లేషిస్తే, భారతీయ యువత విదేశాల వైపు ఎంతలా ఆకర్షితులవుతున్నారో అర్థమవుతుంది.**



ప్రతి ఏటా 25 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశీ బాట పడుతున్నారు.వీరి చదువుల కోసం మన దేశం నుండి సుమారు ₹2.5 లక్షల కోట్ల విదేశీ మారకద్రవ్యం బయటకు వెళ్తోంది.మన దేశంలోని 70 శాతానికి పైగా STEM పట్టభద్రులు ఇతర దేశాల్లో స్థిరపడటానికే మొగ్గు చూపుతున్నారు. ఈ భారీ మేధో వలసలు దేశ ఆర్థిక వ్యవస్థపై మరియు భవిష్యత్తు అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుండి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు వెళ్ళే యువత సంఖ్య ఏటేటా విస్ఫోటకంగా పెరుగుతోంది.

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో ఒక్కోసారి వందలాది మంది తెలుగు యువకులు ఏకకాలంలో బోర్డింగ్ పాస్‌లు పట్టుకుని సరికొత్త గమ్యాల వైపు అడుగేస్తుంటారు. ఇది ఒక వైపు చూస్తే వ్యక్తిగత పురోగతిలా కనిపిస్తుంది. కానీ లోతుగా ఆలోచిస్తే ఈ ప్రవాహం వెనుక ఒక జాతీయ వ్యధ, ఒక వ్యవస్థాగత లోపం దాగి ఉంది.

దేశం లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పెంచి పోషించిన ప్రతిభపై, మరో దేశం పంటను కోస్తోంది ఇది మేధో దోపిడీ కాకపోతే మరేమిటి?విదేశాల వైపు యువత ఆకర్షించబడటానికి కేవలం అక్కడ డబ్బు ఎక్కువ అనే సరళమైన కారణం మాత్రమే చాలదు.

ఇందులో అనేక సామాజిక, ఆర్థిక పొరలున్నాయి.దేశంలో లక్షల మంది ఇంజనీర్లు, మేనేజర్లు తయారవుతున్నారు. కానీ వారి నైపుణ్యానికి తగిన జీతం, హోదా దొరకడం లేదు. చదువుకున్న చదువుకి, చేసే పనికి సంబంధం లేదు అనే నిరాశ నేటి యువతలో బలంగా పాతుకుపోయింది. విదేశాల్లో పని గంటలు, పారదర్శకత, మెరిటోక్రసీ (ప్రతిభకే ప్రాధాన్యత), మరియు వ్యక్తిత్వ గౌరవం ఇవి ఎక్కువగా ఉంటాయని యువత నమ్ముతోంది.

ఇక్కడ రాజకీయ సిఫార్సులు, వారసత్వపోకడలు వారిని నిరుత్సాహపరుస్తున్నాయి. రోడ్లు, నిరంతర విద్యుత్తు, నాణ్యమైన వైద్యం, కాలుష్య రహిత వాతావరణం, పరిశుభ్రత వీటిల్లో స్వదేశం అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉందన్న భావన యువతను ఆకర్షిస్తోం అవినీతి, ప్రతి చిన్న పనికి లంచం ఇవ్వాల్సి రావడం వంటి వ్యవస్థాగత నిరాశలు యువతను దేశం విడిచి వెళ్ళిపోయేలా ప్రోత్సహిస్తున్నాయి. ఐఐటీ (IIT), ఐఐఎమ్ (IIM) వంటి ప్రఖ్యాత ప్రభుత్వ సంస్థల నుండి ప్రతి సంవత్సరం వేలాది మంది ఉత్తీర్ణులవుతున్నారు. వీరి చదువు కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల పన్నుల డబ్బును వెచ్చిస్తోంది. కానీ వారు గ్రాడ్యుయేషన్ పూర్తి కాగానే విదేశాల్లో స్థిరపడుతున్నారు. ఈ మేధో వలస "దీఖుఅఅ ఐతీఖుఅఅ" అనేది కేవలం ఒక వ్యక్తిగత నిర్ణయం కాదు, అది జాతీయ సామర్థ్యంపై పడుతున్న బలమైన దెబ్బ.అయితే, విదేశాల్లో జీవితం అంతా సినిమాల్లో చూపించినట్లు గులాబీ రంగులో ఉంటుందా? అంటే కాదనే చెప్పాలి. సోషల్ మీడియాలో పోస్ట్ చేసే అందమైన ఫోటోల వెనుక అనేక కన్నీటి కథలు ఉన్నాయి. అనేక మంది తెలుగు విద్యార్థులు అక్కడికి వెళ్ళిన తర్వాత అనుభవించే వాస్తవాలు చాలా భిన్నంగా ఉంటున్నాయి.మంచు తుపాన్లలో అర్ధరాత్రి వేళల్లో గ్యాస్ స్టేషన్లలోనో, స్టోర్లలోనో పార్ట్‌టైమ్ జాబ్‌లు చేయడం సాధారణం కాదు.

మన ఊరిలో గలగలా మాట్లాడే యువకులు, అక్కడ భాషా సమస్య వల్ల లోలోపల మధనపడుతుంటారు. కుటుంబానికి, స్నేహితులకు దూరంగా ఉండటం వల్ల కలిగే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. ఓహియో, జార్జియా, మిచిగాన్ వంటి రాష్ట్రాల్లో విపరీతమైన చలికి, పని ఒత్తిడికి తట్టుకోలేక మానసిక అనారోగ్యానికి గురవుతున్న తెలుగు విద్యార్థుల కథలు నేడు మనకు వినిపిస్తున్నాయి.

విదేశాల్లో డాలర్లు సంపాదించినా, అమ్మ చేతి వంట వాసన, తెలుగు పండుగల సందడి, బంధువుల ఆప్యాయత ఇవి మళ్ళీ దొరకవు అని అర్థమయ్యే వేళకు చాలా కాలం గడిచిపోతుంది. యువత విదేశాలకు వెళ్ళడాన్ని మనం చట్టబద్ధంగా ఆపలేం, ఆపాల్సిన పనీ లేదు.

ప్రపంచీకరణ యుగంలో నైపుణ్యం ఎక్కడైనా పని చేయవచ్చు. కానీ బతకాలంటే విదేశం వెళ్ళాల్సిందే అనే సామాజిక ఒత్తిడి నుండి వారిని విముక్తం చేయడం అత్యంత అవసరం. దీనికోసం ప్రభుత్వం, సమాజం కలిసి పని చేయాలి.భారతదేశంలోనే అంతర్జాతీయ స్థాయి పరిశోధనా కేంద్రాలు, టెక్నాలజీ పార్కులు రావాలి. కేవలం ఐటీ రంగమే కాకుండా, కోర్ ఇంజనీరింగ్, రీసెర్చ్ రంగాల్లో విదేశాలతో సమానమైన వేతనాలు కల్పించాలి.యువత ఉద్యోగాల కోసం వెతకడం కంటే, ఉద్యోగాలను సృష్టించేలా ప్రోత్సహించాలి. దీనికి కావలసిన నిధులు, తక్కువ వడ్డీ రుణాలు అందుబాటులోకి రావాలి.జవాబుదారీతనం ఉన్న పాలన, అవినీతి రహిత వ్యవస్థను నిర్మించాలి. ఒక యువ మేధావి తన పనిని శాంతియుతంగా చేసుకునే వాతావరణం ఇక్కడ ఉండాలి. చైనా వంటి దేశాలు చేసినట్లు వెయ్యి మేధావులు (Thousand Talents) కార్యక్రమాల తరహాలో, ప్రవాస భారతీయులను తిరిగి రప్పించాలి. వారి అనుభవాన్ని మన దేశాభివృద్ధిలో వాడుకోవాలి.ప్రియమైన యువతరామా, విదేశాలకు వెళ్ళడం తప్పు కాదు.

కొత్త విషయాలు నేర్చుకోవడం, విజ్ఞానాన్ని సముపార్జించడం గొప్ప విషయమే. కానీ అది ఒక తప్పనిసరి మార్గంగా భావించకండి. మీరు ఏ నేల మీద పుట్టారో, ఏ భాషలో కలలు కన్నారో, ఏ సంస్కృతి మీ వ్యక్తిత్వాన్ని మలిచిందో అదే మీ అసలైన బలం.అమెరికా రోడ్లు వేరే ఎవరో నిర్మించినవి. అవి మీరు నడిస్తే మీవి అవుతాయి కానీ, అవి మీ సొంతం కావు. ఇక్కడ మన గడ్డ మీద నిలబడి, ఇక్కడ ఉన్న సమస్యలను సవాళ్లుగా స్వీకరించి, ఇక్కడే మీ ముద్ర వేసినప్పుడే మీ జీవితానికి పరిపూర్ణమైన అర్థం చేకూరుతుంది. విదేశంలో మీరు ఒక 'NRI' మాత్రమే. స్వదేశంలో మీరు ఒక నేత ఒక నవ నిర్మాత.భారత్‌లో ప్రతిభకు తగిన వేదిక కల్పించడం ప్రభుత్వ బాధ్యత.

కానీ ఆ వేదికను నిర్మించడానికి, విస్తరించడానికి ప్రయత్నించడం మీ బాధ్యత.దేశం నాకేమి చేసింది? అని ప్రశ్నించే ముందు నేను దేశానికి ఏమి చేయగలను? అని ఒక్కసారి ఆత్మపరీక్ష చేసుకోండి. విదేశాల పట్ల ఆకర్షణ సహజమే, కానీ అది వ్యామోహంగా మారి మన మూలాలను మర్చిపోయేలా చేయకూడదు. స్వదేశంపై ప్రేమ, మార్పు తేవాలనే సంకల్పం ఉంటే, మన తెలుగు యువత అద్భుతాలు సృష్టించగలదు. ఆ సమయం ఆసన్నమైంది. మన ప్రయాణం మన మట్టి నుండే మొదలవ్వాలి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# మహిళా రిజర్వేషన్‌పై రాజకీయాలా..?

దేశంలో మహిళల గౌరవం, భద్రత, సమాన హక్కులు అనే అంశాలు ఎప్పుడూ రాజకీయ పార్టీల మాటల్లో పెద్దగా వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా "బేటీ బచావో, బేటీ పడావో" వంటి నినాదాలతో మహిళల అభ్యున్నతిని తమ పాలనలో ముఖ్య అజెండాగా చూపించుకునే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, చట్టసభల్లో మహిళలకు నిజమైన ప్రతినిధిత్వం ఇవ్వాలనే ప్రశ్న వచ్చినప్పుడు మాత్రం ఆచరణలో వెనుకంజ వేస్తోందనే విమర్శలు మరోసారి బలంగా వినిపిస్తున్నాయి.లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విఫలమవడం కేవలం ఒక పార్లమెంటరీ సంఘటన మాత్రమే కాదు, అది మహిళా రాజకీయ సాధికారతపై కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంతవరకు ఉందో బయటపెట్టిన ఘట్టంగా మారింది. ఈ బిల్లును మహిళా రిజర్వేషన్ అమలుతో ముడిపెట్టి, అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశాన్ని కలిపి తీసుకురావడం రాజకీయంగా ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

మహిళా రిజర్వేషన్ అనేది కొత్త ఆలోచన కాదు. దశాబ్దాలుగా చర్చలో ఉన్న ఈ అంశం, దేశ రాజకీయ వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి అత్యంత కీలకమైన సంస్కరణగా భావించబడుతోంది. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు తర్వాత మహిళల రాజకీయ చైతన్యం, నాయకత్వం గణనీయంగా పెరిగిన దృష్ట్యా, అదే నమూనాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా అమలు చేయాలనే డిమాండ్ మరింత బలపడింది.అయితే, ఇంత కీలకమైన అంశాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం చూపిన విధానం అనేక అనుమానాలకు తావిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లును స్వతంత్రంగా తీసుకురావకుండా, డీలిమిటేషన్ వంటి వివాదాస్పద అంశంతో కలిపి ప్రవేశపెట్టడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటనే ప్రశ్నను ప్రతిపక్షాలు మాత్రమే కాదు, సామాన్య ప్రజలు కూడా వేస్తున్నారు.

డీలిమిటేషన్ అనేది ఒక సాంకేతిక, రాజకీయంగా సున్నితమైన ప్రక్రియ. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్వచించడం ద్వారా ప్రాతినిధ్యం సమానంగా ఉండేలా చేయడం దీని ఉద్దేశ్యం. కానీ దీన్ని మహిళా రిజర్వేషన్ అమలుతో అనుసంధానం చేయడం వల్ల, ఒక మంచి సంస్కరణ మరో క్లిష్టమైన రాజకీయ చర్చలో చిక్కుకుంది.లోక్‌సభలో ఈ బిల్లు ఓటింగ్‌కు వచ్చినప్పుడు వచ్చిన ఫలితం కూడా అదే విషయాన్ని ప్రతిబింబించింది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, 298 మంది మాత్రమే అనుకూలంగా ఓటు వేశారు. వ్యతిరేకంగా 230 ఓట్లు పడ్డాయి. రాజ్యాంగ సవరణకు కావాల్సిన రెండు మూడవ వంతు మెజార్టీ (358 ఓట్లు) దూరంగా ఉండటంతో, బిల్లు తిరస్కరణకు గురైంది.

ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన అంశం ఏమిటంటే ఈ బిల్లు విఫలమవడం కేవలం ప్రతిపక్షాల వ్యతిరేకత వల్లే జరిగిందా? లేక ప్రభుత్వం స్వయంగా సరైన వ్యూహంతో ముందుకు రాకపోవడమా? ప్రతిపక్షాలు స్పష్టంగా చెప్పిన అభిప్రాయం ఏమిటంటే మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని, దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టకూడదని. కానీ ప్రభుత్వం మాత్రం ఈ రెండు అంశాలను కలిపి తీసుకువచ్చింది. దీనివల్ల బిల్లు ఆమోదం పొందే అవకాశాలు తగ్గిపోతాయని ముందుగానే తెలిసినా, అదే మార్గాన్ని ఎంచుకోవడం వెనుక రాజకీయ లెక్కలు ఉన్నాయనే అనుమానం బలపడుతోంది.

ఇది చూస్తే, మహిళా సాధికారత అనే ముఖ్యమైన అంశం కూడా రాజకీయ లాభనష్టాల లెక్కల్లో భాగమైపోయిందనే భావన కలుగుతుంది. ఒకవేళ ప్రభుత్వం నిజంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే కట్టుబాటుతో ఉంటే, ఎందుకు ఆ బిల్లును స్వతంత్రంగా తీసుకురాలేదు? ఎందుకు దాన్ని వివాదాస్పద అంశంతో కలిపి ప్రవేశపెట్టింది?

ఇక్కడే "బేటీ బచావో" అనే నినాదం మరియు వాస్తవ రాజకీయ చర్యల మధ్య ఉన్న అంతరం స్పష్టంగా కనిపిస్తోంది. మహిళల విద్య, ఆరోగ్యం, భద్రత గురించి పెద్దగా ప్రచారం చేయడం ఒకవైపు ఉంటే, వారి రాజకీయ హక్కుల విషయంలో మాత్రం సంకోచం చూపించడం మరోవైపు కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ అమలు ఆలస్యం అవుతుండటానికి కారణంగా డీలిమిటేషన్‌ను చూపించడం కూడా ఒక రకమైన బాధ్యత తప్పించుకోవడంగా భావించవచ్చు. ఎందుకంటే డీలిమిటేషన్ ప్రక్రియ ఎప్పుడు జరుగుతుందో, ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడంతో, మహిళా రిజర్వేషన్ అమలు కూడా అనిశ్చితిలో పడుతుంది.ఇది మహిళల రాజకీయ భవిష్యత్తును మరోసారి వాయిదా వేయడమే అవుతుంది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మహిళలకు ఇది ఒక పెద్ద నిరాశ.ఇంకా ముఖ్యంగా, ఈ బిల్లు విఫలమవడం వల్ల బీజేపీ ప్రభుత్వం రాజకీయంగా కూడా ఇబ్బందుల్లో పడింది. మహిళల ఓటు బ్యాంక్‌ను ఆకర్షించడానికి చేసిన ప్రయత్నం, ఈ సంఘటనతో కొంత మేరకు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

ప్రస్తుతం దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ తరహా సంఘటనలు రాజకీయ పార్టీల నమ్మకాన్ని ప్రభావితం చేస్తాయి. మహిళలు కేవలం ఓటర్లుగా కాకుండా, నాయకులుగా ఎదగాలంటే చట్టసభల్లో వారికి తగిన స్థానం ఉండాలి.ఈ నేపథ్యంలో చూస్తే, మహిళా రిజర్వేషన్ బిల్లును సీరియస్‌గా తీసుకోకుండా, రాజకీయ వ్యూహాల కోసం ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి కూడా ప్రమాదకరం. ఇది కేవలం ఒక బిల్లు విఫలమవడం కాదు; ఇది మహిళల ఆశలను, ఆకాంక్షలను వాయిదా వేయడం. ప్రతిపక్షాలు కూడా తమ పాత్రను సమీక్షించుకోవాలి. మహిళా రిజర్వేషన్ అంశంపై నిజమైన కట్టుబాటు ఉంటే, ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి, బిల్లును సరైన రూపంలో తీసుకురావడానికి సహకరించాల్సిన బాధ్యత వారికి కూడా ఉంది. అంతిమంగా, ఈ సంఘటన ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది మహిళా సాధికారతను రాజకీయ నినాదాలకే పరిమితం చేయకుండా, ఆచరణలో కూడా చూపించాల్సిన అవసరం ఉంది.

"బేటీ బచావో, బేటీ పడావో" అనే నినాదం నిజంగా అర్థవంతం కావాలంటే, "బేటీకి కు హక్కు దేవ్వో" అనే చర్య కూడా తీసుకోవాలి. మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం అంటే కేవలం సంక్షేమ పథకాలు ప్రకటించడం కాదు, వారికి నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడం. అందుకే, మహిళా రిజర్వేషన్ బిల్లును మళ్లీ సరైన రూపంలో, స్పష్టమైన లక్ష్యంతో, రాజకీయ లెక్కలకతీతంగా తీసుకురావాలి. లేనిపక్షంలో, ఈ అంశం కూడా మరో రాజకీయ నినాదంగా మిగిలిపోతుంది.

దేశం నిజమైన అభివృద్ధి దిశగా పయనించాలంటే, మహిళల భాగస్వామ్యం ఒక ఎంపిక కాదు అది అవసరం. సమాజంలో సగం జనాభా అయిన మహిళలను నిర్ణయాధికార ప్రక్రియల నుంచి దూరంగా ఉంచితే, అభివృద్ధి అసంపూర్ణంగానే మిగిలిపోతుంది. మహిళలు రాజకీయాల్లోకి, చట్టసభల్లోకి పెద్ద ఎత్తున రావడం అంటే కేవలం వారి వ్యక్తిగత ఎదుగుదల మాత్రమే కాదు; అది సమాజంలో సమతుల్యత, న్యాయం, సమానత్వం పెరగడానికి కీలకమైన అడుగు.

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే, కుటుంబం, ఆరోగ్యం, విద్య, మహిళల భద్రత, ఉపాధి వంటి అనేక కీలక అంశాలపై మరింత సున్నితమైన, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. స్థానిక సంస్థల్లో మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల గ్రామీణ స్థాయిలో వచ్చిన మార్పులు దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. అదే విధంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మహిళలకు తగిన స్థానం కల్పిస్తే పాలనలో నాణ్యత పెరుగుతుంది.

అయితే, మహిళా సాధికారతను కేవలం నినాదాలకే పరిమితం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో మహిళల గురించి పెద్దగా మాట్లాడినా, చట్టసభల్లో వారికి నిజమైన అవకాశాలు ఇవ్వడంలో మాత్రం వెనుకడుగు వేస్తే, అది ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. మాటల్లో మహిళల గౌరవం గురించి చెప్పడం సులభం; కానీ ఆ గౌరవాన్ని అధికార రూపంలో ఇవ్వడం మాత్రం నిజమైన పరీక్ష.

మహిళల భాగస్వామ్యాన్ని చట్టబద్ధంగా, సమర్థవంతంగా అమలు చేయడం అంటే కేవలం ఒక బిల్లు ఆమోదించడం మాత్రమే కాదు. అది ఒక దీర్ఘకాలిక రాజకీయ సంకల్పం కావాలి. రాజకీయ పార్టీల్లో మహిళలకు టికెట్లు ఇవ్వడం నుంచి ప్రారంభించి, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడం వరకు అన్ని స్థాయిల్లో మార్పు అవసరం. అసలు ప్రజాస్వామ్యం అంటే ప్రతి వర్గానికీ సమాన ప్రతినిధిత్వం ఉండటం. మహిళలు కూడా సమాజంలో కీలక భాగమైతే, వారి వాణి చట్టసభల్లో ప్రతిధ్వనించాలి. అది జరిగితేనే ప్రజాస్వామ్యం పటిష్టమవుతుంది. లేదంటే, మహిళా సాధికారత అనే మాటలు కేవలం రాజకీయ ప్రచారానికి మాత్రమే పరిమితమైపోతాయి.

అందుకే, దేశం ముందుకు వెళ్లాలంటే మహిళలకు హక్కులు, అవకాశాలు, నిర్ణయాధికారం ఇవ్వడం తప్పనిసరి. లేకపోతే "మాటల్లో మహిళా సాధికారత, చేతల్లో రాజకీయ ప్రయోజనం" అనే విమర్శలు ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటాయి అనేది నగ్నసత్యం.



మన్నారం నాగరాజు.
తెలంగాణ లోక్సత్తా పార్టీ.
మాజీ రాష్ట్ర అధ్యక్షులు.

# కాంగ్రెస్ జీవిత కాలం మహిళా వ్యతిరేకి.

## కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పురి శ్రీనివాసరావు



**విజయవాడ వెలుతురు ఏప్రిల్ 18:** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ మిత్రపక్షాలు ను రాజకీయ సమాధి చేయాలని 70 కోట్ల మంది దేశ మహిళలు కి కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పురి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల కాలం తర్వాత కూడా మహిళలు పట్ల కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపడం దేశానికే అవమానం అని శ్రీనివాస రావు పేర్కొన్నారు. దేశాన్ని ముక్కలు చేసిన చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెసు అని పేర్కొన్నారు. మహిళలు ప్రజా ప్రతినిధులు కాకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. దేశంలో మహిళలు జీవిత కాలం బానిసలుగా ఉండాలా అని కాంగ్రెసు పార్టీ ని ప్రశ్నించారు. మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెసు పార్టీ ని దేశ బహిష్కరణ చేయాలని శ్రీనివాస రావు డిమాండ్ చేశారు .

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక
# 99 రోజుల కార్యాచరణ

- గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో అరైవ్
- అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్








**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 18 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ .. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ,స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ , జెటిసి చంద్రశేఖర్ గౌడ్,ఇతర ముఖ్య అధికారులు..

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

రాష్ట్రంలో నిర్వహిస్తున్న అరైవ్.. అలైవ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా క్షేమంగా ఇంటికి రావాలనేదే ముఖ్య ఉద్దేశం.. అరైవ్ అలైవ్ ద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రజలందరికి అవగాహన కల్పిస్తున్నాం.. రాష్ట్రంలో సగటు మానవుడు 2 గంటల పాటు వాహనాలు నడుపుతూండగా ప్రజా ప్రతినిధులు సైతం గంటల తరబడి ప్రయాణాలు చేస్తున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమం వారం రోజుల పాటు నిర్వహించాం.. డ్రైవింగ్ చేసే వాళ్ళకే డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇస్తాం.. ఇప్పటికే రాష్ట్రంలో లైసెన్స్‌ల విషయంలో బ్రోకర్స్ వ్యవస్థను తొలగించాం..రానున్న రోజుల్లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ద్వారా డ్రైవింగ్ టెస్టింగ్ విధానం అందుబాటులోకి తీసుకొస్తాం..

రాష్ట్రంలో బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపడుతున్నాం.. రాష్ట్రంలో పోలీసు, రవాణా శాఖ అధికారులను చూస్తే ప్రజలు బయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి..ప్రతి రోజు ఏదో ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలలో కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోతున్నారు అనే వార్తలు చూడాల్సి వస్తుంది.. రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజల విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు.. ప్రమాదాలు జరిగిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.. రాష్ట్రంలో ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ శాఖలకు పటిష్టం చేస్తున్నాం..

ప్రమాదం జరిగిన సమయంలో మొదటి గోల్డెన్ అవర్ లో సహాయం చేస్తే రహవీర్ అవార్డు పేరిట 25 వేలు నగదు ఇస్తున్నాం రాష్ట్రంలో ప్రతి యేటా ఒకరికి 5 సార్లు ప్రభుత్వం కల్పిస్తుంది.. ప్రజలు ప్రమాదాలు జరిగిన సమయంలో భయపడే పరిస్థితిని మరచి సహాయం అందించి ప్రాణదాతలుగా మారండి..

రాష్ట్రంలో ఎక్కడ ప్రమాదం జరిగిన పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రజలకు సేవాలాందిస్తున్నారు.. రాష్ట్రంలో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి సహాయం అందించాలి.. రాష్ట్రంలో ప్రమాదాలు జరుగకుండా ప్రజలందరూ అవగాహన పొందాలని కోరుతున్నాను.. రాష్ట్రంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం.. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా దీక్ష తీసుకోవాలని కోరుతున్నాం..

# రక్తనాళాల్లో బ్లాక్స్ ఉన్నాయా..?

## - ఈ ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది..!



**శరీరం గుండా ఆక్సిజన్ ను, రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ధమనులు. గుండె ఆరోగ్యం ఉండడంలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి. ధమనుల లోపలి గోడల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల ధమనులు మూసుకుపోతాయి. కాలక్రమేణా ఇది రక్తసరఫరాను తగ్గిస్తుంది. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ లేదా మరణం వంటివి వచ్చే ప్రమాదం ఉంది. కనుక ధమనులు మూసుకుపోకుండా జాగ్రత్త వహించాలి. ధమనులు ఆరోగ్యంగా ఉంటేనే గుండె ఆరోగ్యంగా, గుండెపై ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉంటుంది. కనుక ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా అవసరం. మనం తీసుకునే కొన్ని రకాల ఆహారాల ద్వారా ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ధమనులు మూసుకుపోయిన సమస్యతో బాధపడే వారు అలాగే ఈ సమస్య రాకూడదు అని భావించే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ధమనుల ఆరోగ్యాన్ని కాపాడే, మూసుకుపోయిన ధమనుల సమస్యను తగ్గించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

**ఓట్స్, సుగంధ్ర ద్రవ్యాలు..** మూసుకుపోయిన ధమనుల సమస్యతో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైబర్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల ధమనుల్లో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. సుగంధ ద్రవ్యాల్లో కూడా యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తగ్గించడంలో ఇవి ఎంతో దోహదపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గడం వల్ల ధమనులు, గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అల్లం, మిరపకాయలు, దాల్చిన చెక్క, మిరియాలు వంటి వాటిని తీసుకోవడం వల్ల ధమనులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది.

**టమాటాలు..** ధమనులు మూసుకుపోకుండా నిరోధించడంలో టమాటాలు అద్భుతంగా పనిచేస్తాయి. టమాటాల్లో లైకోపీన్, విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. టమాటాలను అల్లం, దాల్చిన చెక్క వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల మరింత మేలు కలుగుతుంది. అలాగే ధమనులు మూసుకుపోకుండా చేయడంలో క్యాబేజి, బ్రోకలీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు ఎంతో దోహదపడతాయి. వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ధమనులు మూసుకుపోయే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

సిట్రస్ జాతి పండ్లను తీసుకోవడం వల్ల గుండె జబ్బులతో పాటు గుండెపోటు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ పండ్లల్లో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ ను తగ్గించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**చేపలు..** చేపలను తీసుకోవడం కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వీటిలో ఒమెగా 3ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గేలా మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. చేపలను తీసుకోవడం వల్ల వాపు తగ్గడంతో పాటు రక్తం గడ్డకట్టడం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల ధమనులు మూసుకుపోవడం తగ్గడంతో పాటు ఈ సమస్య భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుందని, ఈ ఆహారాలు గుండె ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

## రోజు రోజుకీ ప్రజలను ఇబ్బంది పెడుతున్న

# వాయు కాలుష్యం సమస్య..

## - జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టమే..

**రోజురోజుకీ పెరుగుతున్న వాయు కాలుష్యం పర్యావరణ సమస్య మాత్రమే కాదు ఇది పెరుగుతున్న ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని నిపుణులు పేర్కొంటున్నారు. నిరంతరం దగ్గు నుండి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి వరకు కలుషితమైన గాలి మన శ్వాసకోశ వ్యవస్థను నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. ప్రపంచంలోని 100 అత్యంత కలుషిత నగరాల్లో 92 నగరాలు భారతదేశంలోనే ఉన్నాయి. ఈ జాబితాలో న్యూఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 99 శాతం మంది ప్రజలు భద్రతా ప్రమాణాలు సూచించిన దాని కంటే కలుషిత గాలిని పీల్చుకుంటున్నారు. దీంతో పర్యావరణ కాలుష్యం శ్వాసకోశ వ్యవస్థ పనితీరు దెబ్బతినడానికి ప్రధాన కారకంగా మారింది. కాలుష్య కారకాలు పరిమితిని దాటడం, పీల్చే కణ పదార్థం, రసాయనాలు వాయు నిర్మాణ మార్గానికి దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తాయి.**



**ధూమపానం చేయకపోయినా..**

దహన ఉత్పన్న లోహాలు, సేంద్రీయ కార్బన్ కణాలు ఊపిరితిత్తుల కణజాలంలోకి లోతుగా చొచ్చుకుపోతాయి. ఇవి అల్వియోలీ, రక్తనాళాల మధ్య సన్నని అవరోధాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలిక మంట, అసాధారణ కణాల పెరుగుదలతో పాటు ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుంది. పొగమంచు కారణంగా ఆస్తమా దాడులు పెరుగుతాయి. సూక్ష్మకణాలు వాయు మార్గాలను ఇరుకు చేస్తాయి. దీంతో దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాయు కాలుష్యానికి గురి కావడం వల్ల ధూమపానం చేయని వారిలో కూడా క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వేగవంతంగా వస్తుంది. దీంతో ధూమపానం చేయని వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ఊపిరితిత్తులతోపాటు ఈ సమస్యలు కూడా..**

వాయు కాలుష్యం కారణంగా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని అంతేకాకుండా ఎక్కువగా మరణాలు హృదయ సంబంధ కారణాలతో ముడిపడి ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తులే దెబ్బతింటాయని చాలా మంది భావిస్తారు కానీ ఇది మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. రక్తపోటు, రక్తహీనత, పునరుత్పత్తి సమస్యలు, చర్మం, జీర్ణ సమస్యలు ఇలా అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. అనేక వాయు కాలుష్య సంబంధిత రుగ్మతలు నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతాయి. కనుక ఛాతీ ఎక్స్ రేలు, సిటి స్కాన్స్ వంటి పరీక్షలు చేయించుకోవాలి. అధిక వాయు కాలుష్యానికి గురి అయ్యే వారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వల్ల హాని ఎక్కువగా కలగకుండా ఉంటుంది. అలాగే వాయుకాలుష్యానికి గురి అయ్యే వారు శ్వాసకోశ రక్షణ పరికరాలను వాడడం మంచిది. దీని వల్ల నష్టం తగ్గుతుంది. ఇంట్లో ఎయిర్ క్వాలిటీని పరీక్షించుకోవడం, ఎన్95 లేదా ఎన్99 మాస్క్ లను వాడడం, ప్యూరిఫైయర్ లను ఉపయోగించడం వంటి పద్ధతులను పాటించాలి. ఇలా చేయడం వల్ల వాయుకాలుష్యం కారణంగా ఊపిరితిత్తులకు, మొత్తం శరీరానికి కలిగే నష్టం తగ్గుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

# ఇసుక లారీలపై ములుగు జిల్లా పోలీసుల ప్రతాపం

### పోలగోని భాస్కర్ గౌడ్ అధ్యక్షుడు పెద్ద అంబార్ పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:**తెలంగాణ రాష్ట్రం ఉన్నా ఇసుక లారీలు హైదరాబాద్ లో భవన నిర్మాణల కోసం భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నల్గొండ, పెద్దపల్లి, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల నుండి ి+వీణజ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంప్ లలో లోడింగ్ చేసుకున్న తర్వాత ఇసుక లారీలు వివిధ రోడ్డు మార్గాల ద్వారా హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలలోని జిల్లాలకి ఇసుకను చేరవేసేందుకు వివిధ ఇసుక లారీల ద్వారా కృషిచేస్తుంటే ములుగు జిల్లాలోని పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మరియు అశ్వపురం మండలంలోని విజయనగరం, ఆనంతారం, అశ్వపురం ర్యాంప్ లలో లోడ్ ఐన ఇసుక లారీలను ములుగు జిల్లాలోని రోడ్ల ద్వారా రావద్దని అడ్డుకున్నారు. ఈరోజు ములుగు జిల్లా పోలీసులు అడ్డుకుంటే రేపు ఖమ్మం జిల్లాలో కూడా ఇదే పరిస్థితి ఎదురైతే లారీలు హైదరాబాద్ ఎలా చేరుకుంటాయి. పోలీసుల వైఖరిని ఇసుక లారీ ఓనర్స్ వ్యతిరేకిస్తున్నారు. పోలీసుల తీరు మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు. లారీలకి రోడ్డు టాక్స్ జిల్లాకో విధంగా కట్టడం లేదు రాష్ట్ర వ్యాప్తంగా తిరగడానికి స్టేట్ రోడ్డు టాక్స్ కడుతున్నామని తెలియజేస్తున్నారు. అన్ని జిల్లాలకు ఒక లాగా ములుగు జిల్లాకు ఒక లాగా వ్యవహరించడాన్ని పెద్ద అంబార్ పేట ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ తప్పుపడుతుంది.




కొత్త కొత్త విధానాలను పెట్టి లారీ ఒనర్స్ ని నష్టాలకు గురిచేయవద్దని తెలియజేయుచున్నాము. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఖమ్మం జిల్లా మీదగా హైదరాబాద్ చేరుకోవాలి అంటే సుమారుగా ఐదు వేల రూపాయలు అదనంగా ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి దీనివలన ఖర్చులు పెరుగుతాయి అందువల్ల ఇసుక రేట్లపై ప్రభావం చూపుతుంది. ఒక్కరోజులో హైదరాబాద్ వచ్చే ఇసుక లారీలు చుట్టూ తిరిగి రావడం వల్ల రెండు రోజుల సమయం పడుతుంది. కావున హైదరాబాద్ సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా పోతుంది. సాధారణంగా టన్ను ఇసుక 1600 రూపాయలకు అమ్ముడుపోయేది. చుట్టూ తిరిగి రావడంతో సుమారుగా టన్ను ఇసుక కి 1800 రూపాయల అమ్ముడుపోతుంది. సామాన్యులకు సొంత ఇల్లు కట్టుకోవాలి అనుకునే వారికి టన్ను ఇసుక 200 నుండి 300 రూపాయల భారం పడుతుంది కావున ఎక్కడ లోడ్ జరిగిన ఏ మార్గాన వచ్చిన ఇబ్బందులు పెట్టకుండా హైదరాబాద్ చేరుకునే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మనవి.

# స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం.

**మోత్కూర్,ఏప్రిల్ 18,(వెలుతురు న్యూస్ ):**జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో స్కోప్ సంస్థ బాల్యవివాహాల నిర్మూలనకు "విజిలెన్స్ డే" ను నిర్వహించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ బాల్యవివాహాల నిర్మూలన కొరకు పనిచేస్తున్న "స్కోప్" స్వచ్ఛంద సంస్థ పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, మహిళలు తో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేశారు . స్కోప్ సంస్థ జిల్లా యంత్రాంగం పంచాయతీలు పాఠశాలలు మరియు మత నాయకులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన మన అందరి బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ 1098కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ ఆవుల వెంకన్న మాటాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006




ప్రకారం శి, అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అలివేలు మంగ, ఎ.రేణుక, ఉపాధ్యాయులు సత్తయ్య, శ్రీను, శ్యామల, మహిళలు ఎం. రేణుక, జి సువర్ణ, వీ రేణుక, ఆశా వర్కర్స్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బి ఎల్ ఎ టు నకరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేద్దాం.

### బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 18:** పట్టణ కేంద్రంలో బి ఎల్ ఎ టు బూతు లెవెల్ అసిస్టెంట్ బిజెపి మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య మండల ఇంచార్జ్ కొరివి శంకర్ హాజరు కావడం జరిగింది వీరిరువురూ మాట్లాడుతూ వచ్చేవారం 25వ తారీకు కట్టంగూరు మండలంలో జరగబోయే బి ఎల్ ఎ టు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం,చేయవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఓటు వేయడం మహిళలని కించపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక విధానాలు కనబడుతున్నాయి. మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని సంకల్పంతో బిజెపి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే దీనికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మహిళా లోకాన్ని అగౌరవపరిచే విధంగా వారు బిల్లుని వ్యతిరేకించడం మహిళలని



చట్టసభల్లో తీసుకురావడం అనేది కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు అనడానికి ఇది నిదర్శనం ఇలాంటి చర్యలని ముక్తకంఠంతోటి యావత్ మహిళా లోకం ఖండించాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య సీనియర్ నాయకులు డోగ్పర్తి సుభాష్ ,కట్ట యాదయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, గజ్జల రాము, కార్యదర్శి బందెల సంజీవ కోశాధికారి గురుకు జ్యోతి బిజెపి నాయకులు శ్యామ్ సుందర్ ,రాపోలు రమేష్, బైరగోని రమేష్, రమేష్, శానగుండ మల్లికార్జున చారి, రాపర్తి గణేష్, మేడి పరశురాం, దావునూరి అజయ్, కురివి మల్లేశం, ఆవుల సాయికుమార్, సురివి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ భూసేకరణలో భారీ అన్యాయం




### హైకోర్టు ఆదేశాలను విస్మరించిన అధికారులపై రైతుల ఆగ్రహం...

### 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్....

### తక్కువ పరిహారం, పోలీస్ కేసులతో రైతుల ఆందోళన తీవ్రం....

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నిమ్జ్ ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ అంశం తీవ్ర వివాదంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులపై జరుగుతున్న అన్యాయాలపై జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి. రాంచందర్‌తో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించిన కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించి, భూములు కోల్పోయే వారికి పునరావాసం కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం, జిల్లా అధికారులు, నిమ్జ్ యంత్రాంగం ఈ ఆదేశాలను పూర్తిగా విస్మరిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.

భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడమే కాకుండా, పొలాల చుట్టూ కంచెలు వేస్తూ రైతులను భూముల నుంచి దూరం చేస్తున్నారని ఆరోపించారు. నిమ్జ్ ప్రాజెక్టు పేరుతో స్థానిక ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే అంశాన్ని విస్మరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

ఇంకా, 4 ఎకరాల భూమి కోల్పోయిన రైతులకు కేవలం 2 ఎకరాల మేరకే పరిహారం చెల్లించారని, ప్రస్తుతం టీజీఐఐసీ అధికారులు పూర్తి భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. భూములు ఇవ్వమని చెప్పిన రైతులపై పోలీస్ కేసులు నమోదు చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇన్నాళ్లుగా శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడం, కోర్టు ఉత్తర్వులు ఉన్నా అమలు చేయకపోవడం తీవ్ర అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్ ధరలకు అనుగుణంగా భూముల విలువను పునఃసమీక్షించి, న్యాయమైన పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇకపై తమ డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం.

### సుమన్ నాయక్ ప్రత్యేక పూజలు.



**మేడిపల్లి వెలుతురు, ఏప్రిల్ 18:** మల్కాజ్గిరి నగరపాలక సంస్థ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఈస్ట్ బాలాజీహిల్స్ ఫేస్-1 కాలనీ శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంను ఆలయకమిటీ సభ్యులు,అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు సురేష్,గిరి,కాలనీ అధ్యక్షులు రవీందర్,పరశురాములు,సునీల్ పాండు,కాలని అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి నుండి ఉప్పల్ కు షటిల్ సర్వీసులు ప్రారంభం.



మేడిపల్లి వెలుతురు, ఏప్రిల్ 18: ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు షటిల్ బస్ సర్వీసులను ప్రారంభించినట్లు ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కె. కవిత తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్‌కు చేరుకుని,అక్కడి నుంచి నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ మెట్రో రైల్వే స్టేషన్ వరకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ షటిల్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 12.20 గంటల వరకు నిరంతరంగా ఈ బస్సులు నడుస్తాయని తెలిపారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ రూపొందించినట్లు చెప్పారు. దీంతో ప్రయాణికులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా మెట్రో రైలు సేవలను వినియోగించే వారికి ఈ షటిల్ సర్వీసులు అనుసంధానంగా పనిచేసి ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చనున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని కె.కవిత విజ్ఞప్తి చేశారు.

## పటాన్‌చెరులో అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు



**పటాన్‌చెరు వెలుతురు ఏప్రిల్ 18:**పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేడుకలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఆలయానికి విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్ ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్

### అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:**తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## హలో ఉద్యమకారుడా..చలో తార్నాక..



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 18:** మండలం నుంచి సమావేశానికి బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి వెళ్లడం జరిగింది.అనంతరం ఎస్కే చాంద్ మాట్లాడుతూ. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము ఇవ్వాలి. 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలి. నిజమైన ఉద్యమకారుల గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. 50 లక్షల రూపాయల మెడికల్ సౌకర్యం కల్పించాలి. ఉద్యమంలో పోరాటం చేసి చనిపోయిన వారి కుటుంబాలను గుర్తించి వారి కుటుంబాలన ప్రభుత్వం ఆదుకోవాలి.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్. మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్ (బోగారం మాజీ ఉపసర్పంచ్).ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి. ఉద్యమ నాయకులు మందడి రవీందర్ రెడ్డి. మాజీ మండల ఉపాధ్యక్షులు మద్ద గల నరసింహ ఉద్యమ నాయకులు కొండ మల్లేష్ కైరం కొండ సంతోష్ వంగాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పసి హృదయాల పెద్ద మనసు.

## స్నేహితురాలి కుటుంబానికి విద్యార్థుల ఆర్థిక సహాయం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 18:** మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాల బిబినగర్ లో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థులలో కనిపించిన మానవత్వం అందరినీ కదిలించింది. ఇటీవల తమతో కలిసి చదువుకున్న విద్యార్థినీ మునిపంపుల గ్రామానికీ చెందిన మెడి లాస్య మరణించిన విషాద సంఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.పరీక్షలు పూర్తయ్యిన అనంతరం ఆ విద్యార్థినితో చదువుకున్న సహ బాలికా విద్యార్థులు అందరూ కలిసి ఆమె ఇంటికి వెళ్లి వల్ల అమ్మ నన్నలను కుటుంబ సభ్యులను,పరామర్శించారు. అంతేకాకుండా తమవంతుగా కొంత ఆర్థిక సహాయం సేకరించి ఆ విద్యార్థిని కుటుంబానికి అందజేశారు. చిన్న వయసులోనే ఇంతటి సహానుభూతి, మానవత్వం చూపిన ఈ విద్యార్థుల చర్యను గ్రామస్థులు ప్రశంసించారు.విద్యార్థుల ఈ ఉదార మనసు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యకమంలో సుక్క వరలక్ష్మి,మేఘన, రేణు బవ్య ఇందు సహారా , అక్షయ, లక్ష్మీ ప్రసన్న, కీర్తి తులసి, శ్రీజ, బావన , యువదీప్తి, వింధ్య, ప్రవళిక , తులసి, శరణ్య, దివ్య, నిహారిక, సమీరా, శివాని మరియు తదితరులు పాల్గొన్నారు.

## చీకటిమాడు గ్రామంలో ఇంటింటికి సిపిఐ నిధి సేకరణ



**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 18:**ఇంటింటికి సిపిఐ కార్యక్రమం సందర్భంగా శనివారం మునుగోడు మండలంలోని చీకటిమాడు గ్రామంలో ఇంటింటికి సిపిఐ నిధి సేకరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం సిపిఐ జిల్లా కమిటీ మెంబర్ సురిగి చలపతి మండల కార్యదర్శి చాపల శ్రీను మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాసం చీకటిమామిడి శాఖ కార్యదర్శి తాటికొండ సైదులు సహాయ కార్యదర్శి చింతల వెంకటయ్య 4వ వార్డ్ మెంబర్ ఎరుకొండ భాగ్యలక్ష్మి నగేష్ పులకరం పాపయ్య మేడి చంద్రయ్య పుల్కరం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభ ఆర్భాటమే తప్ప వరి ధాన్యం కొనుగోలు సున్నా.....

### --------------బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య



**మోత్కూర్,ఏప్రిల్ 18,(వెలుతురు న్యూస్ ):**మోత్కూర్ వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది రోజుల క్రితం వ్యవసాయ మార్కెట్లో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు రైతుల వద్ద గింజ కొనలేదని దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద , దళారుల వద్ద ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని అకాల వర్షాల బారిన పడకుండా దళారులు అడిగిన ధరకు ఇస్తూ రైతులు నిలువు దోపిడీకి గురిఅవుతున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆదేశాలు అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉంటూ రైతుల వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి కనీస ఏర్పాట్లు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులు రాబోయే అకాల వర్షాల భయంతో రోజురోజు భయాందోళనకు గురవుతుండగా అధికారులు మార్కెట్ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాటు చేసి అకాల వర్షాల నుండి రైతులను ఆదుకోవాలని సంబంధిత అధికారులను పాలకవర్గాన్ని కోరారు.

## కాశమేని చంద్రయ్య మృతి ముదిరాజ్ సంఘానికి తీరని లోటు



**మోత్కూర్, ఏప్రిల్ 18,(వెలుతురు న్యూస్ ):** ఇటీవల అకాల మృతి చెందిన కాశమేని చంద్రయ్య ముదిరాజ్ మృతి ముదిరాజు సంఘానికి తీరని లోటని ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కోమటి మచ్చ గిరి అన్నారు. ఈరోజు సుమంగళి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన చంద్రయ్య దశదినకర్మలో పాల్గొని చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోత్కూర్ లో పెద్దమ్మ గుడి నిర్మాణంలో,మొదటి సారిగా భవానీ మాల ధారణలో, ముదిరాజ్ సంఘం సమస్యల పరిష్కారంలో చంద్రయ్య పోషించిన పాత్ర వెలకట్టలేనిదని ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు చంద్రయ్యకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం సోమ నరసయ్య పన్నాల శ్రీనివాస్ రెడ్డి,కోమటి జనార్ధన్, దొంతరబోయిన వెంకటేశం,మన్నే మల్లయ్య, గుండు నర్సయ్య, గనగాని అనిల్,నిమ్మల బిక్షపతి, బందెల రవి,శ్రీను, శ్రీహరి, భీమయ్య, చిరంజీవి నాగయ్య, రాజు,వీరేశం, అవిలయ్య, బిక్షపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు సత్రంలో ... లోక కళ్యాణార్థం, విశ్వశాంతిని కాంక్షిస్తూ...

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం...

### మున్నూరు కాపు సత్రం ట్రస్ట్ అధ్యక్షులు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ , మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



**యాదగిరిగుట్ట , ఏప్రిల్ 18 వెలుతురు** యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఈనెల 19వ తేదీ ఆదివారం రోజున భారీ ఎత్తున శ్రీ సుదర్శన నారసింహ హోమాన్ని, అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మున్నూరు కాపు సత్రం ట్రస్ట్ అధ్యక్షులు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ , మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు తెలిపారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రం భవనంలో వారు మాట్లాడారు. విశ్వ శాంతి కోసం, లోక కళ్యాణార్థం ఈనెల 19 వ తేదీ ఆదివారం రోజున 108 మంది దంపతులతో 33 హోమ గుండాలతో శ్రీ సుదర్శన నరసింహ మహా హోమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు అదే విధంగా ఒక వెయ్యి ఎనిమిది మంది దంపతులతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామని అన్నారు. అందరి ప్రోత్సాహంతో ప్రతి ఒక్కరి సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాల నుండి మున్నూరు కాపు సామాజిక బంధువులు, భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని అన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు వీఐపీలు ప్రముఖులకు తగిన వసతి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు . ఉదయం ఏడు గంటలకు హోమం ప్రారంభమవుతుందని, అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతుందని తెలిపారు. గత నెల రోజులుగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తామందరం కృషి చేస్తున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట మున్నూరు కాపు సత్రంలో మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ హోమం, స్వామి వారి కల్యాణాన్ని కని విని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామని తెలిపారు . రెండు తెలుగు రాష్ట్రాలు , దేశమంతా సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం నేతలు పలుగుల శ్రీనివాస్, పుప్పాల నరసింహులు, తూడి జనార్ధన్ , ఎలుగల కుమారస్వామి, విక్రమ్, పోతంశెట్టి అనిల్ , రజనీకాంత్ , లక్ష్మణ్ , పాశం నవీన్, ఆవుల సురేందర్, వంగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతం చేయాలి-సిపిఐ



**గుండాల ఏప్రిల్ 18(వెలుతురు):**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక హైమావతి ఫంక్షన్ హాల్ నందు సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం జరిగింది ఇట్టి సమావేశానికి సభాధ్యక్షులు జి మోహన్ రెడ్డి అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశ చేశాడు గుండాల మండల వ్యాప్తంగా ప్రతి గ్రామములో 200 పైచిలుకు లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించితీ అకాల వర్షాలతో అన్నదాతలు నష్టం కాకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. ప్రతి సెంటర్కు కావలసిన గోనె సంచులను ప అందించాలి అన్నారు.కొనుగోలు చేసిన వెంటనే రెండు రోజుల్లోనే రైతుల అకౌంట్లో పడాలి డిమాండ్ చేశారు ఝజూఱ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ ఝజూఱగడపగడప కార్యక్రమాన్ని ఈనెల 21 నుండి ప్రారంభం అవుతుంది కాబట్టి ప్రతి కార్యకర సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు దయాకర్ రెడ్డి కొమురయ్య జోసఫ్ యాదయ్య స్వామి బిక్షం తదితరులు పాల్గొన్నారు

## కురుమ ఆత్మ గౌరవ భవనాన్ని ఆంధ్ర వాళ్లకు అప్పగిస్తారా ?

### కోకాపేట కురుమ సంఘం భవనం లీజుకు ఇవ్వడం సరైంది కాదు.. యాదగిరిగుట్ట లో చండీశ్వర సదనం ఇతరులకు ఎలా అప్పగిస్తారు ? కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కర్రె వెంకటయ్య , దొడ్డి శ్రీనాథ్ , మాదారం కృష్ణ



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 18 వెలుతురు** గత ప్రభుత్వ హయాంలో కోకాపేటలో ఐదు ఎకరాల భూమి కేటాయించి, రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేసి నిర్మించిన కురుమ కులస్తుల ఆత్మగౌరవ భవనమైన దొడ్డి కొమురయ్య కురుమ భవనాన్ని ఆంధ్ర పెత్తందారులకు లీజుకు ఇస్తామంటే సహించేది లేదని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కర్రె వెంకటయ్య , దొడ్డి శ్రీనాథ్ , మాదారం కృష్ణ తదితరులు అన్నారు . కురుమ సంఘం భవనాన్ని విక్రయించేందుకు కుట్ర చేస్తున్నట్ల అనుమానం కలుగుతుందన్నారు. వెంటనే లీజును రద్దు చేసి కురుమ కులస్తులకు అప్పగించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా కురుమ కులస్తులను ఏకం చేసి ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో రాష్ట్ర కురుమ సంఘ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కురుమ కులస్తులకు లక్ష 25 వేల నిధులతో గొర్ల యూనిట్ల అందజేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గొర్లకు టీకా మందులు కూడా ఇవ్వడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో కురుమ కులస్తుల నిధులతో నిర్మించిన చండీశ్వర సదనం ముమ్మాటికి కురుమ కులస్తులకు చెందిందన్నారు. కానీ కురుమ కులస్తులకు ఇక్కడ భవనం లేకుండా చండీశ్వర సదనాన్ని ఒక ప్రైవేటు సంస్థకు లీజుకి ఇవ్వడం సరైనది కాదన్నారు. పవిత్ర యాదగిరిగుట్ట క్షేత్రంలో కురుమ కులస్తులకు భవనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేందుకు కుట్ర చేస్తున్నట్టుగా కనిపిస్తుంది అన్నారు. గుట్ట ప్రెసిడెన్సీయల్ సూట్ పక్కనే కురుమ సంఘం భవన నిర్మాణానికి గత ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డిని ప్రభుత్వం స్థలం కోరితే సానుకూలంగా స్పందించారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కురుమలకు స్థలం లేకుండా చేశారన్నారు. అదే స్థలాన్ని ముదిరాజ్ కులస్తులకు కేటాయించారు అని గుర్తు చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పందించి పక్కనే ఉన్న స్థలంలో కుర్మ సంఘ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో పెద్ద ఎత్తున సభ్యత్వాలను చేసి కురుమలను ఐక్యం చేస్తామని అన్నారు కురుమలకు సంబంధించిన ఆస్తులను కాపాడుకుంటామని అన్నారు . ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానల్ టు నేతలు దొడ్డి శ్రీనాథ్ కురుమ, కర్కె సత్యనారాయణ , మాదారం కృష్ణ , అడికే సంతోష్ , మంగ నరసింహులు, ఒగ్గు బిక్షపతి , కర్రే చంద్రశేఖర్ , గౌడ శ్రీశైలం, ఆత్కూరి ఐలయ్య, కర్రే సిద్ధులు, బండ సిద్ధులు, మోటే శేఖర్, ఎడపల్లి కరుణాకర్, కాదూరి కర్ణాకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమానికి మొదటి దశ శిక్షణ కార్యక్రమం



గుండాల ఏప్రిల్ 18(వెలుతురు):యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా సెన్సస్ 2027 మొదటి దశకు సంబంధించి ఎన్యూమరేటర్స్ మరియు సూపెర్వైసర్స్ శిక్షణ తరగతులు శనివారం రోజున ప్రారంభం కావడం జరిగింది. గుండాల మండలం లో మొదటి బాచ్ శిక్షణా తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 9:30 గంటలకు మండల తహసీల్దార్ హరికృష్ణ అద్వర్యం లో ప్రారంభించడం జరిగింది. మొదటి బాచ్ శిక్షణ తరగతులను 18.04.2026 నుండి 21.04.2026 వరకు నిర్వహించడం జరుగుతుంది. మాస్టర్ ట్రైనర్ గ వస్తకొండూర్ స్కూల్ అసిస్టెంట్ జంపాల రాజు మరియు మోత్కూర్ స్కూల్ అసిస్టెంట్ సుధాకర్ వ్యవహరిస్తున్నారు. ఇట్టి శిక్షణ తరగతులను ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ...3 రోజుల శిక్షణ తరగతులను క్రమశిక్షణ తో నిర్వహించాలని మరియు 2027 జన గణనను విజయవంతం చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకల, సెన్సస్ కోఆర్డినేటర్ వీూూ శ్రీనివాస్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

## భారతీయ సంప్రదాయ కళలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**మోత్కూర్, ఏప్రిల్ 18,(వెలుతురు న్యూస్ ):** మోత్కూర్ మున్సిపాలిటీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో భారతీయ సంప్రదాయ కళలపై మరియు నాట్యం మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మినిస్టర్ ఆఫ్ కల్చర్ సహకారంతో సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్భుతమైన నృత్య ప్రదర్శనలు మనసుని ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. ఈ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి చాడ మంజుల మరియు సభ్యురాలు కొత్తకొండ ఉషారాణి గార్లు కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు బహుకరించి సర్టిఫికెట్లు అందచేశారు.ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ అరవింద్ రాయుడు మాట్లాడుతూ శనివారంతో పరీక్షలు ముగిసిన వెంటనే విద్యార్థులకి చాలా మంచి కార్యక్రమం ఈ సొసైటీ ద్వారా అందించడం చాలా హర్షణీయం అని,భారతీయ శాస్త్రీయ నృత్యాలు అయినటువంటి భరతనాట్యం, కూచిపూడి మరియు కథాకళి లను కుడా చిన్న చూపు చూడకుండా అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా శ్రీ కొత్తకొండ శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు జయశ్రీ, వెంకటయ్య, వెంకటాచారి, అంజయ్య,ఉప్పలయ్య, ప్రవీణ్, రాంప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల పాఠశాలల్లో కోహిర్ ఎంఈఓ ఆకస్మిక తనిఖీలు

**సీఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష...**

**ఏప్రిల్ 23న మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించాలని ఆదేశాలు...**





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల విద్యా అధికారి మొహమ్మద్ జాకిర్ హుస్సేన్ శనివారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎంపిపిఎస్ సజ్జాపూర్, ఎంపియూపీఎస్ బదంపేట్, ఎంపిపిఎస్ ఖానాపూర్, ఎంపిపిఎస్ కొత్తూరు (కె) పాఠశాలలను సందర్శించి విద్యా ప్రమాణాలు, సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు (కె) మరియు ఖానాపూర్ పాఠశాలల్లో సెయింట్ గోబియన్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పనులు వేగంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశమైన ఎంఈఓ, ఏప్రిల్ 23న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (గ్రూపీ) నిర్వహించాలని ఆదేశించారు. ఆ రోజునే విద్యార్థులకు ఫలితాలు అందజేసి, వారి విద్యా పురోగతిపై తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకుని, పిల్లల అభ్యాసాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంఈఓ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పిల్లలు పాఠ్యాంశాలపై పట్టు పెంచుకోవడం, సాధారణ జ్ఞానం అభివృద్ధి చేసుకోవడం కోసం పత్రికలు చదవడం, ప్రతిరోజూ టీవీలో వార్తలు చూడడం అలవాటు చేయాలని సూచించారు. కొత్తూరు (కె) పాఠశాలలో గ్రామ సర్పంచ్ నరసింలు ఎంఈఓ సమక్షంలో పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మండల విద్యా శాఖతో కలిసి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలు విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పాఠశాలల అభివృద్ధిలో సమాజం భాగస్వామ్యాన్ని పెంచడానికి కీలకంగా మారనున్నాయి.

# బసవ జయంతి సందర్భంగా జహీరాబాద్‌లో ఘనంగా రక్తదాన శిబిరం

**లింగాయత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...**

**రక్తదానం చేయడం ఒక మహత్తరమైన పుణ్యకార్యం...**

**ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్....**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య కాలేజ్ రోడ్డులోని బసవ ఫంక్షన్ హాల్‌లో లింగాయత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బసవ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ బసవ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రక్తదానం చేయడం ఒక మహత్తరమైన పుణ్యకార్యమని, అవసర సమయంలో అనేక ప్రాణాలను రక్షించగల గొప్ప సేవ అని పేర్కొన్నారు. బసవ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. సమాజ సేవలో యువత ముందుండి పాల్గొనడం చాలా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ సుభాష్, కౌన్సిలర్ విశ్వేశ్వర్, నాయకులు ప్రభు పటేల్, నగేష్ తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ప్రయాణ భద్రతపై వాహనదారులకు కీలక సూచనలు ఇచ్చిన ఎస్ఐ కాశీనాథ్

**బిఆర్ఎస్ నాయకులు భీమ్ రావు సొంత నిధులతో 50 హెల్మెట్ల పంపిణీ....**

**కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి సమతా, సర్పంచ్ ప్రతినిధి భీమ్ రావు....**





**జహిరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మండలంలోని హుగ్గెల్లి తండాలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల రక్షణను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ ప్రతినిధి భీమ్ రావ్ రాథోడ్ స్వంతంగా 50 హెల్మెట్లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సర్పంచ్ చొరవ గ్రామ ప్రజలలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. హెల్మెట్ వినియోగం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం తగ్గుతుందని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఈ కార్యక్రమం ద్వారా సూచించారు. గ్రామస్థులు ఈ మంచి కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో భద్రతా సంస్కృతిని పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయని అందరూ అభిప్రాయపడ్డారు ఇట్టి ప్రోగ్రాంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కాశీనాత్, గ్రామ కార్యదర్శి సమత, హెడ్ మాస్టర్ శర్మ, ఉప సర్పాంచ్ కంటి రామ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు బికు రాథోడ్, దీవి దాస్, గోనె, కిషన్, లాలూ, రవీందర్, కృష్ణ, సాయి కిరణ్, సునీల్, అనిల్, చందు, విజయ్,రాజు, మధు, ప్రభు, రాహుల్, రవి, పరశురామ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన యాగ పత్రిక ఆవిష్కరణ



**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 18 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో మే 18 నుండి జూన్ 15 వరకు నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ మహతి జ్యోతిషాలయంలో మే 18 నుండి జూన్ 15 వరకు జరగనున్న లక్ష్మీ సుదర్శన యాగ మహోత్సవాన్ని లోక కళ్యాణార్థం నిర్వహించతలపెట్టిన యాగ పత్రికను రంగంపేట పీఠాధిపతులు శ్రీ మాధవా నంద సరస్వతి స్వామి వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహతి జ్యోతిష్యాలయ వ్యవస్థాపకులు మల మంచి గురురాజ శర్మ మరియు చిన్ని మధుకర్ శర్మ వేద పండితులు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సమ్మర్ సెలవులతో చిన్నారుల సంబరాలు

## జహీరాబాద్‌లో స్కూల్ పిల్లల ఆనందోత్సాహం



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో స్కూల్ పిల్లలు సమ్మర్ సెలవులను స్వాగతిస్తూ ఆనందంలో మునిగిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు ఇవాళ్టి నుంచి వేసవి సెలవులు ప్రారంభమవడంతో, చివరి రోజు స్కూల్‌కు వెళ్లిన విద్యార్థులు బయటకు రాగానే ఆనందంతో కేరింతలు కొట్టారు. స్కూల్ వద్దకు వచ్చిన తల్లిదండ్రులతో కలిసి “సెలవులు వచ్చాయి” అంటూ చిన్నారులు ఉత్సాహంగా ఇంటి బాట పట్టారు. కొంతమంది పిల్లలు ఇంటికి చేరుకున్న వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి డాన్సులు చేస్తూ, ఒకరిపై ఒకరు నీళ్లు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పిల్లల ఈ ఆనందాన్ని తల్లిదండ్రులు సంతోషంగా ఆస్వాదించారు. ప్రతిరోజూ పిల్లలను స్కూల్‌కు పంపే తల్లిదండ్రులకు కూడా ఈ సెలవులు కొంత విశ్రాంతిని కలిగించాయి. సుమారు 40 రోజుల పాటు ఉండే ఈ సెలవుల్లో పిల్లలు సంతోషంగా గడపడంతో పాటు కొత్త విషయాలు నేర్చుకోవాలని తల్లిదండ్రులు సూచించారు.

**అల్గోల్ మెథడిస్ట్ చర్చి నిర్మాణానికి తట్టు నారాయణ ఉదార విరాళం**

**రూ.20 వేల చెక్కు అందజేత...**

**ఘనంగా సన్మానించిన చర్చి కమిటీ సభ్యులు...**



జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న మెథడిస్ట్ చర్చి అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ (టిఎన్ఆర్) తన సేవా భావాన్ని చాటుకుంటూ చర్చి నిర్మాణానికి రూ. 20,000 విలువైన చెక్కును విరాళంగా అందజేశారు.
చర్చి కమిటీ సభ్యులు మరియు బిఆర్ఎస్ నాయకుడు అనిల్ విజ్ఞప్తిని స్వీకరించిన తట్టు నారాయణ, శనివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కును చర్చి పాస్టర్ పి. సుందర్ రాజ్, అల్లిపూర్ పాస్టర్ సామ్యూల్, రాజు (చర్చి లేమన్) మరియు ఇతర కమిటీ సభ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడిన చర్చి ప్రతినిధులు, నిర్మాణంలో ఉన్న చర్చి కి అవసరమైన సహాయం అందించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. తట్టు నారాయణ చేసిన విరాళం చర్చి నిర్మాణ పనులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు తట్టు నారాయణను శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. స్థానిక ప్రజలు, నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన సేవా భావాన్ని కొనియాడారు.

## వైభవంగా బోనాల ఉత్సవం



**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 18 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం గంగమ్మ తల్లి బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవం సర్పంచ్ సురేష్ మరియు ఉప సర్పంచ్ సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాలను తీసుకొని మహిళలు గ్రామంలో నుండి గంగమ్మ తల్లి ఆలయం వరకు చేరుకొని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి గ్రామ ప్రజలను సుభిక్షంగా ఉంచాలని మొక్కినట్లు చెప్పారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టాప్ యాంగిల్ అందాలతో కియారా



ఎంఎస్ ధోనీ సినిమాతో బాలీవుడ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ. ఈ అమ్మడు తెలుగు లో భరత్ అనే నేను మరియు వినయ విధేయ రామ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా ల్లో భరత్ అనే నేను మంచి విజయాన్ని సొంతం చేసుకోగా వినయ విధేయ రామ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. మరో వైపు బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఈ అమ్మడు హీరోయిన్ గా అక్కడ ఏడాదికి రెండు మూడు సినిమాలు వస్తూనే ఉన్నాయి. పెళ్లి తర్వాత కూడా కెరీర్ ఏమాత్రం జోరు తగ్గలేదు. ఈమె జోరు టాలీవుడ్ లో కూడా కంటిన్యూ అవుతోంది. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమా లో నటిస్తోంది. %ూశ్రీంశీ =ముఓ% - అక్కడ కాక పుట్టిస్తోన్న కుర్రాళ్ల త్రయం! ఇంత బిజీగా ఉన్న కియారా అద్వానీ అందాల ఆరబోత విషయంలో తనకు తానే సాటి అన్నట్లుగా హాట్ ఫోటో షూట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. మోడలింగ్ లో ఈ అమ్మడి సందడి అంతా ఇంతా కాదు. ఇక ఈ అమ్మడు కవర్ పేజీ ఫోటో స్టిల్స్ ఆహా ఓహో అన్నట్లుగా ఉంటాయి అనడంలో కూడా సందేహం లేదు. తాజాగా ఈ ఫోటోతో ఫ్యాన్స్ మతి పోగొట్టినంత పని చేసింది. బ్లాక్ పాయింట్ తో బ్లూ జీన్స్ టాప్ తో క్లీ వేజ్ షో చేస్తూ మతి పోగొట్టింది. టైట్ జీన్స్ తో ఈ అమ్మడి అందాల ఆరబోత కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఒక వైపు సినిమా ల్లో అందాల ఆరబోత చేస్తూ మరో వైపు ఇలా సోషల్ మీడియాలో అందాల విందు చేస్తూ తెగ హడావిడి చేస్తోంది.

## అప్సరను మించే అందమైన మౌనీ.. గ్లామర్ ట్రీట్



మౌనీరాయ్ అందరికీ సుపరిచితమే. ముందుగా హిందీ సీరియల్స్ లో తన కెరీర్ ని మొదలుపెట్టింది. అలానే అందరికీ పరిచయం అయ్యింది. ముఖ్యంగా నాగిని సీరియల్ లో ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోయారు. నిజంగా నాగిని ఉంటే, తనలానే ఉంటుందా అనేలా తన నటనతో అలరించింది. ఆ తర్వాత నాగినీ కి సీక్వెన్స్ చాలా వచ్చాయి. కానీ, మౌనీ రాయ్ చూపించినంత గ్రేస్ ఇతర నటీమణులు చూపించలేకపోయారు. ఇలా, సీరియల్స్ లో మెప్పించిన తర్వాత ఆ క్రేజ్ తో సినిమాల్లోకి అడుగుపెట్టింది. రణవీర్, అలియా భట్ జంటగా నటించిన బ్రహ్మాస్త్ర మొదటి భాగంలో ఏకంగా విలన్ పాత్రలో నటించింది. ఈ అందమైన విలన్ కు అందరూ దాసోహమైపోయారు. ఈ మూవీతో ఆమె కేవలం ఉత్తరాది ప్రేక్షకులకు మాత్రమే కాకుండా, దక్షిణాది ప్రేక్షకులను కూడా అలరించింది. ఇక్కడ కూడా ఆమెకు ఫ్యాన్స్ పెరిగిపోయారు.- పిక్ టాక్ : టాప్ యాంగిల్ అందాలతో కియారా కాగా, మౌని రాయ్ సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన ఫోటోలు షేర్ చేసి ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్ లో మెరిసింది. బ్లాక్ కలర్ మ్యాక్సీ డ్రెస్ కాగా, కోల్డ్ షోల్డర్స్ డిజైన్ చేసి ఉన్నాయి. ఈ డ్రెస్ ఆమె ఒంటికి అతుక్కుపోయి ఉంది. ఆమె సొగసులు స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా ఆమె థైస్ మరింత ఆకర్షణీయంగా కనపడుతున్నాయి. ఇక, తన డ్రెస్ కి మ్యాచ్ అయ్యేలా బ్లాక్ కలర్ హై హీల్స్ ధరించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. లైకుల వర్షం కురిపిస్తున్నారు. హాట్ , క్యూట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, బ్రహ్మాస్త్ర తర్వాత మౌని రాయ్ కి ఆఫర్లు క్యూలు కడుతున్నాయి. ఇటీవల కేజీఎఫ్ లో ఓ స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ఇలాంటి మరిన్ని ఆఫర్లు ఆమెకు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇండస్ట్రీలో చాలా కాలం నుంచి ఉంటున్నా, ఇంకా ఆమె అందానికి తగినంత గుర్తింపు మాత్రం రాలేదనే చెప్పాలి. మరి ఫ్యూచర్ లో ఆమెకు ఎలాంటి ఆఫర్లు వస్తాయో చూడాలి.



## జిగేల్ డ్రెస్సింగ్ డ్రెస్సింగ్‌లో జాన్వీ మెరుపులు





బాలీవుడ్ బ్యూటీ జాన్వీకి స్పెషల్ గా పరిచయం అవసరం లేదు. శ్రీదేవి కూతురిగా సినిమాల్లోకి రాకముందు నుంచీ పరిచయమే. ఆ హోదాలోనే ఇండస్ట్రీలోనే అడుగుపెట్టింది. జాన్వీ తన సినీ కెరీర్ మొదలుపెట్టి ఐదేళ్లు అవుతోంది. అయితే, ఇప్పటి వరకు చెప్పుకోదగిన హిట్ మాత్రం అందుకోలేకపోయింది. తాజాగా, ఈ బ్యూటీ 'బవాల్'అనే మూవీలో నటించింది. ఈ మూవీలో ఆమెకు జోడిగా వరుణ్ ధావన్ నటించారు. సాజిద్ నడియద్ వాలా నిర్మించిన ఈ సినిమాకి, నితేశ్ తివారి దర్శకత్వం వహించాడు. డైరెక్ట్ గా ఓటీటీలో విడుదల కాగా, బాగానే ఆకట్టుకుంది. దక్షిణాదిన కూడా సత్తా చాటేందుకు ట్రై చేస్తోంది. - అక్కడ కాక పుట్టిస్తోన్న కుర్రాళ్ల త్రయం! కాగా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ఈ క్రమంలో ఆమె తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఆ వీడియోలో ఆమె వివిధ రంగుల దుస్తుల్లో మెరిసిపోయింది. అన్నీ జిగేల్ జిగేల్ మనే దస్తులు కావడం విశేషం. ఈ వీడియో ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఒక్కో రంగు డ్రెస్ లో ఒక్కోలా ముస్తాబై, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఇక, ఈ బ్యూటీ తెలుగులో దేవర మూవీతో గ్రాండ్ గా లాంఛ్ కాబోతోంది. తెలుగులో మొదటి సినిమానే ఆమెకు ఎన్టీఆర్ తో కలిసి నటించే అవకాశం రావడం విశేషం. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. ఈ మూవీలో జాన్వీ లుక్ ని గతంలోనే రివీల్ చేశారు. ఈ మూవీలో ఆమె డీగ్లామర్ లుక్ లో కనిపిస్తుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, మరో వైపు ఈ బ్యూటీ తమిళంలోనూ అడుగుపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓ సినిమా ఒకే అయినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.బ్యాలెన్స్డ్ గా అటు తెలుగులోనూ, ఇటు తమిళంలోనూ తన కెరీర్ ని కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరసగా, రెండు హిట్లు పడితే, ఇక దక్షిణాదిన జాన్వీ కెరీర్ కి ఎలాంటి డోకా లేదనే చెప్పొచ్చు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పంచవతి విద్యాలయలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి..









**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా**

**మహబూబ్ నగర్ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు**

**పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**

**మహబూబ్ నగర్ జిల్లా వెలుతురు ఏప్రిల్ 18:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిఅరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పంచవతి విద్యాలయలో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి..చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ట్రాఫిక్ రూల్స్ సిగ్నల్స్ ,జీబ్రా క్రాసింగ్ ,స్కూల్ హాస్పిటల్ జోన్,యూటర్న్ తదితర వాటిపై విద్యార్థులు అవగాహన కల్పించారు..మహబూబ్ నగర్ డిగ్రీ కాలేజీ నుండి పంచవతీ విద్యాలయం వరకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ వాహనదారులతో కలిసి బైక్ ర్యాలీ చేసిన మంత్రులు
పంచవతీ విద్యాలయం రోడ్ సేఫ్టీ అవేర్నెస్ లో భాగంగా హెల్త్ క్యాంప్, ఐ క్యాంప్ ను ప్రారంభించారు.. సిపిఆర్ పై అవగాహన కల్పించారు..రోడ్డు నిబంధనలు పాటిస్తాం ప్రమాదాలను తగ్గిస్తాం అని విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించిన మంత్రులు..రోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబాలు పడే ఇబ్బందులు ఇంటి పెద్దను కోల్పోతే పిల్లలు పడే కష్టాల పై నృత్యాల ద్వారా వివరించిన విద్యార్థులు రోడ్డు నిబంధనలు పాటిస్తామని ,రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ కర్తవ్యాలు నిర్వహిస్తామని విద్యార్థులతో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్..కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ,జిల్లా కలెక్టర్ పుష్ప గుప్తా, జెటిసి చంద్రశేఖర్ గౌడ్,ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వారం రోజులుగా రవాణా శాఖ పోలీస్ శాఖ కలిసి రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించడానికి అరైవ్ - అలైవ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి..శనివారం రోజున ఉదయం పేపర్లు చూస్తే రెండు ప్రమాదాలు 17 మంది మృతి చెందారు...ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు మరణాలు కనిపిస్తున్నాయిరోడ్డు ప్రమాదాల్లో ఇంటి పెద్ద ఆర్థికంగా నిలబెట్టే మనిషి చనిపోతే ఆ కుటుంబం పడే ఇబ్బందులు చూడండి..

**ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం లేనిది విజయవంతం కాదు..**

తెలంగాణ రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రంగా చేయాలని కోరుతున్న..గతంలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే కేసుల భయంతో ఎవరు పట్టించుకోకపోయేది..ఇప్పుడు ప్రమాదం జరిగిన మొదటి గంటలో హాస్పిటల్ కి చేర్పిస్తే 25 వేల పారితోషికం తో రహవీర్ అవార్డు అందిస్తుందిసంవత్సరంలో ఒక్కరు ఐదు సార్లు ఈ అవార్డు పొందవచ్చు..విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడానికి యునిసెఫ్ సహకారంతో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం..విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత మేము రోడ్డు నిబంధనలు పాటిస్తామని హామీ పత్రాన్ని తీసుకురావాలి..దీని వల్ల కొంత మార్పు జరుగుతుందని భావిస్తున్నాం..ప్రతి ఒక్కరు బాధ్యత గా రహదారి భద్రత పాఠ్యాంశం నేర్చుకోవాలి.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి నెల రోడ్ సేఫ్టీ కమిటీలు వేసి సమావేశాలు నిర్వహిస్తుంది..మనకు మనమే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయాలి.. మన వల్ల ఇతరులకు ప్రమాదం ఏర్పడకుండా ,మనకు మనం ప్రమాదం కోరి తెచ్చుకోకుండా పాటించాలి..

# ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ కార్యక్రమం.







**ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ కార్యక్రమం.**

**గ్రామ సమస్యలను గ్రామంలోనే సత్వరమే పరిష్కరించే విధంగా ఆదేశాలు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,**

**శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు వెలుతురు ఏప్రిల్ 18:**ప్రజల సమస్యలను గ్రామాలలోనే క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, నేరుగా ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాయినిగూడెం, కొత్తూరు, పంచోత్తుల పల్లె గ్రామాలకు సంబంధించి, అనంతరం సర్వాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో పెగడపల్లి, సర్వాపురం, అంకన్నగూడెం గ్రామాల ప్రజల సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను నేరుగా పరిష్కరించడానికి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలలో ఉండే గ్రామస్తులు కార్యాలయాలకు రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో ఉంచుకొని స్వయంగా ఆ గ్రామాలలోనే ప్రజా దర్బార్ నిర్వహించి, సమస్యలపై గ్రామ అభివృద్ధిపై కూలంకషంగా చర్చించుకోవడానికి అణువుగా ఉండటానికి ఇలాంటి కార్యక్రమాలను ప్రజలతో మమేకమై ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించడం వలన ప్రజలు సమస్యల నుంచి ఉపశమనం కలగడమే కాక అనేక ప్రయోజనాలు చేకూరుతూ మెరుగైన అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి అహర్నిశలు జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలోనే ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కరించడానికి వీలవుతుందని, మారుమూల ప్రాంతాలలో ఉండే ప్రజలు సమస్యల విన్నపానికై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని గ్రామాలకే ప్రభుత్వ యంత్రాంగం అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ప్రజలు, అర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఏప్రిల్ 17, 2026 ఒక చీకటి రోజు.

**ఇది భారతదేశ 'నారీ శక్తి'కి జరిగిన క్షమించరాని ద్రోహం.**

**అశోక్ ముస్తాపురే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి.**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 18:**మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ మరియు దాని ×.చీ.ఐ.× కూటమి తమ మహిళా వ్యతిరేక ఆలోచనా ధోరణిని మరోసారి బయటపెట్టుకున్నాయి. ముప్పై ఏళ్ల పాటు మహిళా రిజర్వేషన్లను అడ్డుకున్నారు. ఆ తర్వాత దీన్ని పరిహాసం చేశారు. ఈరోజు ఏకంగా దీన్ని నిలిపివేశారు. ఇది రాజకీయం కాదు.. మహిళలు సాధికారత సాధిస్తారనే భయం! మహిళలు అధికార పీఠాలను అధిరోహిస్తుంటే రాహుల్ గాంధీకి, ఆయన మిత్రపక్షాలకు ఎందుకు అంత భయం?మహిళలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడటమే తప్ప, వారిని చట్టసభల ప్రతినిధులుగా చూడటం కాంగ్రెస్‌కి ఇష్టం లేదా?మన తల్లులు, అక్క - చెల్లెళ్లు, ఆడబిడ్డలు, కూతుర్లకు.. సాధికారత కల్పించే ఒక బిల్లు వీగిపోతుంటే, సంబరాలు చేసుకోవడం కంటే సిగ్గుచేటు మరొకటి లేదు.పార్లమెంటు లోపల వారు కొట్టిన చప్పట్లు భారతదేశంలోని ప్రతి మహిళను అవమానించడమే. మహిళలకు అధికారం ఉండకూడదని, వారికి ప్రాతినిధ్యం దక్కకూడదని కాంగ్రెస్ బలంగా కోరుకుంటుంది. మహిళాసాధికారత కాదు వారిని నియంత్రించడమే కాంగ్రెస్ లక్ష్యం.ఇక్కడ కాంగ్రెస్ మర్చిపోతున్న విషయం ఏంటంటే.. భారత మహిళాలోకం ఇదంతా గమనిస్తోంది.రాబోయే ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సుల ద్వారా భారత మహిళలు వారికి తగిన బుద్ధి చెబుతారు..

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com